R.No.M 3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT
A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపుటం 16 సంచిక 19 | శుక్రవారం - 4-5-45 - నెల్లూరు. | వెల 0-1-6.

[ఆంధ్ర దేశీయ బీమా ఏజంట్ల మహాసభ విశేషాలు 3-వ పేజీలో]

అతడు లేకుంటే దేశమే లేదు

వాడే జాతీయవాది : స్టేట్ కాంగ్రెసే శరణ్యం

ఇక్కడ సమావేశమైన మిమ్ములను సంబోధించే టప్పుడు నా హృదయం సంతోష విషాదాలమధ్య ఊగిసలాడుచున్నది. సంస్థయందు అగుపడుచున్న త్యాగబుద్ధినీ, ఉత్సాహాన్నీ పనిచేస్తూవున్న నూతన రక్తాన్నీ చూచి నాకు సంతోషం కలుగుచున్నది. కాని ఆంధ్ర మహాసభలో రెండుతెగల మధ్య సామరస్యాన్ని కుదర్చటానికి చేసిన ప్రయత్నాలన్నీ శోచనీయంగా విఫలమైనందుకు నేను విచారపడు చున్నాను. ఈ చీలికల ప్రభావము అఖిల హైద్రాబాదు వ్యవస్థలకు కూడా వ్యాపిస్తుందని నేను అనేకపర్యాయాలుచెప్పినాను. గత కొలదిమాసాల్లో జరిగినసంఘటనలు, దానిలోని సత్యాన్ని ఋజువుచేసినవి. ప్రస్తుతపు యీ ధోరణినిమార్చుకోకపోతే, యీ చీలికలు బ్రహ్మాండమైన ఆకృతిని వహించి, హైదరాబాదున కంతకూ సంబంధించిన ప్రజాపుద్యమపు అన్ని రంగాలలోనూ వ్యాపించవచ్చును. ఇది పోవాలెనని నేను ప్రార్థిస్తున్నాను. మంచి జరుగగలదనే విశ్వాసంతో నేను మిమ్ములను సంబోధిస్తూ నాలుగు వాక్యాలు చెప్పదలచుకున్నాను. ఆంధ్రమహాసభలోని యీ చీలిక మరొక తెగవారికివలెనే మీకుగూడా పరపతిని సంపాదించదని చెప్పవలసి వచ్చినందులకు క్షమించండి.

వ్రాతలలో, మాటలలో నిగ్రహం వహించటం చాలా అవసరం. ఒకరి నొకరు నిర్మూలించవలెననటం వ్యర్థం. రెండు మహాసభలల్లో ఏ ఒకరూ రెండవ సభను నశింపచేయజాలరు. అట్లా చేయటానికి ప్రయత్నించటంవల్ల, ఇదివరకే తెలంగాణాలోని వాతావరణాన్ని కలుషితమొనరించిన వైషమ్యంలో ఆజ్యం పోసినట్లయింది. ఎంత అరుచికరంగా కనుపించినప్పటికీ నాకు యదార్థంచెప్పక తప్పదు. ప్రస్తుతం యీ సభకు విధాతలుగానున్న నా కమ్యూనిస్టు మిత్రులకు (అందుచే లక్షలకొద్ది ప్రజల అదృష్టాన్ని నిర్ణయించే వారయినందున) నేను యీ సందర్భములో కొంతచెప్పవలసియున్నది. తెలంగాణాలోని జాతీయవాది హృదయము ప్రమాదకరంగా గాయపడ్డది. ఈ గాయాన్ని మాన్ప ప్రయత్నించండి. ఇదిజరగనిదే యీ చీలిక సమసిపోదు. జాతీయవాది తత్వాన్ని మీరు గౌరవించాలి. పరిహసించకూడదు. తన వునికిని నిలబెట్టుకొనుటకు అతడు దృఢసంకల్పుడైయున్నాడు. అది గూడా సగౌరవంగా. దేశానికి అతడు ప్రాణము. అతడు లేకుంటే దేశమేలేదు.

ప్రజాసంస్థయెడ అవ్యభిచారభక్తి, పార్టీతత్వాలను ఉచితమైన హద్దులలోవుంచటం, పరిస్థితిని అభివృద్ధపరచటంలో చాలావరకు ఉపకరించగలవు. కమ్యూనిస్టుపార్టీని బలపరచటానికి ధనికత్వాన్ని ప్రజలచే అంగీకరింపజేయటానికీ, మీరుచూపిన విపరీత వుత్సాహము సౌమ్యమార్గాలలో ఒకు దుడుకులను తెచ్చి అభ్యుదయ శక్తుల సానుభూతిని గూడా క్షీణింప జేసింది. ఆత్మపరీక్షా దృష్టితో అవలోకించుకొని పరిస్థితి అత్యవసరంగా వాంఛించే దానిని, వెంటనే పూనుకొనిచేయటానికి యిప్పటికే సమయము మించిపోయినది. వేదు వేం దరంలో వివిధవ్యక్తులు రాత్రింబవళ్ళు చేసిన ప్రయత్నాలల్లో అవసరాలు అనవసరాలు అయిన నిరోధాలు ఏదో ఒక పక్షంవల్ల కల్పించబడ్డవి. అవన్నీ సామరస్యాన్ని కలిగించటంలో విఫలమైనవి, అప్పటికీ

స్వామి రామానందతీర్థ,
(హైద్రాబాదు కాంగ్రెసువాది)

నిరాశాజనకమైన ఆపరిస్థితులలో హృదయపూర్వకముగా, ప్రజాశ్రేయస్సు కోరే కొందరు దేశభక్తులు రెండు పక్షాలనూ కేంద్రసంస్థలోకి చేర్చే ఒక మార్గాన్ని సూచించారు. ఈ చీలిక ప్రాంతీయంగా వచ్చింది కావటంచేత సంకుచితమైన హద్దులను దాటి ముందుకు రాదు. బ్రహ్మదారమవును. ఈ నిద్రాణమైయున్న ప్రజాపుద్యమశక్తులు మేల్కొనును. హైద్రాబాద్ రాజకీయ ఆకాశం తేజోవంతమగును.

(కొరవ 8-వ పేజీలో)

నైజాం ఆంధ్రమహాసభ, ఖమ్మం.

ఖమ్మంమెట్టులో యీనెల (ఏప్రిల్) 26, 27, 28 తేదీలలో 12-వ ఆంధ్రమహాసభ జరిగింది. సభలో ఉపన్యసించిన స్టేట్‌కాంగ్రెస్ నాయకుడైన శ్రీ స్వామీ రామానందతీర్థ ప్రసంగం స్థలాంతరమున ప్రకటితం. ప్రేక్షకులు 12 వేలవరకూ వచ్చినారు. ప్రతినిధులుమాత్రము చాలాతక్కువ. సుమారు మూడువందలమాత్రం వచ్చివుంటారు. కేవలం కమ్యూనిస్టుల ఆధిపత్యంలో జరుపబడింది సభ. జీవం తెలియని ప్రాంతములోనలె యున్నట్లుగా కమ్యూనిస్టు నేరరులు కొన్ని దౌర్జన్యాలు, అత్యాచారాలు చేశారు. అందుకు కారణం ఏమిటాఅని ఆలోచించితే, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, మునగాల మొదలగు బ్రిటిషు ప్రాంతములనుండి వచ్చిన కమ్యూనిస్టు వాలంటీరులే కారణమని తేలింది.

జాతీయవాదులు బజారులలో కరపత్రాలు పంచుతూవుంటే, వాటిని దౌర్జన్యంగా కలబడి, లాగుకొని చింపివేసినారు. కొంతమందిని దెబ్బలుకూడా కొట్టినారు. మహాసభ పెండ్యాలలో కరపత్రములను పంచుటకువెళ్లిన సికింద్రాబాదు, సూర్యాపేట కార్యకర్తలను, వారివలంటీరు కార్యాలయంలో అరెస్టు చేసి, మహాసభ పూర్తి అయిన తర్వాత వదలినారు. ఇష్టమువచ్చిన కూతలుకూయటం, దౌర్జన్యం చేయటం, పెడదుపట్టుక వెళ్లడంగూడా జరిగింది. అయితే ఈకమ్యూనిస్టు దౌర్జన్యాన్ని జాతీయతత్వకాంతి ఒకక్షణమైనా ప్రజ్వరిల్లకుండా దల్లార్పబడింది. రాష్ట్రమందలి ముఖ్య జాతీయవాదు లెవ్వరునూ ఈ సభకు వెళ్ళలేదు. అచ్చట పాల్గొన్నవారు కమ్యూనిస్టు కార్యకర్తలూ, మామూలు జాతరను చూచుటకువచ్చిన ప్రజానీకం. స్త్రీలు కొన్నివేల సంఖ్యలో వచ్చుట విశేషమైన సంగతి. మొత్తముమీద, నిజాం రాష్ట్రమందు జరుపబడిన అన్నిసభలకన్న హెచ్చు జనం యీ ఖమ్మంసభకు హాజరయినారు. సభాధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డి, మాస్కోమానసపుత్రుడు.

గోవాడ సభలు

జాతీయవాదుల గోవాడ సభలు జయప్రదంగా జరిగినవి. కాంగ్రెస్ నినాదములతో దిక్కులు పిక్కటిల్లినవి. సభలో కమ్యూనిస్టులెవరైనా హాజరైవుంటే భయంతో వారి గుండెలు ఆగిపోయేవి. కనుకనుంటల సభలకు సభనుండి తిరిగివెళ్లే వారిపై కామ్రేడ్లు దౌర్జన్యం చేశారు. పైగా తమ అమ్మలయారు కార్యాలయంపైకి రైతులు వచ్చారట. ఇది కట్టుకథ, వచ్చిఉండ్రని, శ్రీ కల్లూరు చంద్రమౌళిగారు గూడా అంటున్నారు.

కిసాన్ కాంగ్రెస్‌సభ

గుంటూరు జిల్లా కిసాన్ కాంగ్రెసు మహాసభ ఆచార్యరంగాగారి అధ్యక్షతన జరిగినది. యం. భక్తవత్సలంగారు ప్రారంభోపన్యాస మిచ్చినారు. సభకు 40 వేల మంది ప్రజలు 800 ఎద్దులబండ్ల ప్రజలు దండులతోసహా వచ్చినవి. సభ కస్తూరిబా గాంధి నగరంలో జరిగినది. ఆసభలో యీక్రిందివారిని నూతన సంవత్సరమునకు కమిటీగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: శ్రీ ఆందే జగన్మోహనరావు. వుపాధ్యక్షులు:పాములూరి సూర్యనారాయణ. కార్యదర్శి. పేర్నిసుబ్బారావు. సహాయకార్యదర్శి: రావెళ్ల ఆదినారాయణ, బి సత్యన్నారాయణరెడ్డి. సభ్యులు: శ్రీ బావిన సుబ్బారావు. గోగినేని వెంకటసుబ్బయ్య. వానిరెడ్డి బుచ్చి నాయుడు. వస్సెం భద్రారెడ్డి. షేక్ మహబూసాహెబ్. షేక్‌గారీసాహెబ్. వుల్లి వెంకటాద్రిమయ్య. దామచర్ల సీతారామయ్య గారలను ఎన్నుకొనిరి. తరువాత సభలో గాంధిగారి నాయకత్వముయెడల విశ్వాసము తెలియచేస్తూ ఓమూలు రైతుల పురికొని రద్దుచేయాలని తీర్మానించింది. రైతాంగ అవసర తీర్మానము వ్యవసాయ కూలీల సమస్యలను గూర్చి చర్చించింది. అర్జంటుజట్లు తెచ్చిపెట్టే వ్యవసాయాధాయపు పన్ను పద్ధతిని వ్యతిరేకిస్తూ అభిప్రాయాన్ని ప్రకటించడమైనది.

వేముంబాక రామిరెడ్డిహత్య

నెల్లూరు తా॥ తాళ్ళపాకి వేముంబాక రామిరెడ్డిగారిని గత 2 తేది సా॥ సుమారు 8 గం॥ లప్పుడు వూరికి సమీపంలో చెరువుకట్టమీద బరిశలతో పొడిచి చంపినట్లు తెలుస్తుంది.

ఆయుర్వేద విద్యార్థికాంగ్రెస్

బెజవాడ శ్రీ వెంకటేశ్వరాయుర్వేద కళాశాల విద్యార్థులున్ను గుంటూరు శ్రీరామమోహనాయుర్వేద కళాశాల విద్యార్థులున్ను తే 28-3-45 ది సమావేశమై "ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద విద్యార్థి కాంగ్రెస్"అను సంఘమును స్థాపించిరి. తాత్కాలికముగా ఈ దిగువ వారిని కార్యనిర్వాహకవర్గముగా ఎన్నుకొనడమైనది.

అధ్యక్షులు: గుత్తిరెడ్డి శివరామరెడ్డిగారు. ఉపాధ్యక్షులు: కావటి సాంబశివరావుగారు. కార్యదర్శి: చిరువోలు గోపాలరావుగారు. సహాయకార్యదర్శి సాయపనేని భద్రయ్యగారు. కోశాధిపతి: షేక్ఫరీదు సాహెబ్‌గారు. సహాయ కోశాధిపతి మాల్యవంతం సీతారామాచార్యులుగారు. ఉద్దేశ్యములు: (1) ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద విద్యార్థులెల్లరు ఐక్యత గలిగియుండుట (2) ఆయుర్వేదాభివృద్ధికరములైన ప్రయత్నములు చేయుట (3) ఆయుర్వేదౌన్నత్యమును తెలియజేయుట (4) ఆయుర్వేదవిద్యార్థులకు కావలసిన కనీసపు కోర్కెలను నెరవేర్చుకొనుట.

నియమములు (1) ఆంధ్రరాష్ట్రమునందు ఆయుర్వేద విద్య నభ్యసించు ప్రతి విద్యార్థికి యిందు సభ్యత్వపు హక్కుగలదు. (2) ప్రతి సభ్యుడున్ను సంవత్సరమునకు 1 రూపాయకు తక్కువగాని చందాను చెల్లించవలయును. (3) ప్రతి సభ్యుడున్ను సంఘాభివృద్ధికై శక్తివంచనలేక పనిచేయవలెను. ఇందులకై ఆంధ్రరాష్ట్రమందున్న ఆయుర్వేద విద్యార్థులెల్లరు తమతమ కళాశాలల గురుకులముల పేరు నామాలిచ్చి పైసంఘములో పాల్గొన అన్నివిధముల కోర్పెడ ప్రార్థన.

వివరములకు: దిగువ చిరునామాకు వ్రాయవలయును. చిరువోలు గోపాలరావు కార్యదర్శి. ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద విద్యార్థి కాంగ్రెస్, పిల్లలవారిమేడ, కొత్తపేట, బెజవాడ.

ఆయుర్వేదం: శస్త్రచికిత్స

ఆయుర్వేదంలో శస్త్రచికిత్సలేదని అజ్ఞానులు భావిస్తున్నారు. మనము దానిని శాస్త్రరీత్యా ఆచరింపక ప్రభుత్వాలాదరణలేక అభివృద్ధిలోకి రాలేదు. ఆయుర్వేద అభివృద్ధికిత్తోడ్పడే ప్రతిఒక్కరూ ముందడుగు వేసి ప్రభుత్వంపై ఒత్తిడిచేసి శస్త్రచికిత్సకు అనుమతిని సంపాదించవలెను. మనకెందుకని పూరుకొంటే మన ఆయుర్వేదశాస్త్రాన్ని అధోగతిపాలు చేసినవారమౌతాము. —సాయపనేని భద్రయ్యచౌదరి.

గుం॥ జి॥ రైతుసంఘ ఆఫీసు

గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యాలయం నేటి నుండి ఆంధ్రరైతాంగ విద్యాలయం జరుగునంత కాలం నిడుబ్రోలుకు మార్చబడెను. —కార్యదర్శి.

రైతాంగ విద్యాలయం

ఆంధ్ర రైతాంగ విద్యాలయం నిడుబ్రోలులో రామా. నీడు విద్యాలయంలో ఏప్రెల్ 27 వ తేదీన ఆరంభమైనది. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన, తమిళనాడు కాంగ్రెస్‌నాయకులు భక్తవత్సలంగారు విద్యాలయాన్ని సాంప్రదాయకంగా ఆరంభించారు. పిదప శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మాట్లాడుతూ, గుండు వుకు వంగనామాలపెట్టిన కమ్యూనిస్టులవలెగాక, కష్టానుకై, స్వచ్ఛమైన దేశసేవకులై మెలగవలెనని విద్యార్థులకు హితబోధ చేసినారు.

RARE OPPORTUNITY.

13-5-45

ఆదివారం సా॥ 6-30.

నెల్లూరు టవున్‌హాలులో

గానసభ


గానకోకిలం టి. కె. యశోదాదేవి గాత్రం

విద్వాన్ నరిదే సుబ్బారావు. ఫిడేలు.

మృదంగ విద్వాన్ కాటయ్యశాస్త్రి (మృదంగం)

రేట్లు రు 10 (Patrons) 5, 3, 2, 1.

టిక్కెట్లు కోమలవిలాస్‌లో.



7,500 నయమయినవి

టాన్సినాల్

TONSINOL



గొంతు కండలకు (టాన్సిల్సు)

కత్తి కోతలేని మందు

40 దినములకు రు. 3. 20 దినములకు రు. 5.

పోస్టుఖర్చులు వేరు.

టాన్సినాల్ అన్ని షాపుల దొరకును.

టాన్సినాల్ లెబరేటరీ,

53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

బ్రాంచి: 2/15, పీటర్సు మాల్ వీ. మైలాపూర్.

వినాయకలో

4—5—45 శుక్రవారం

కర్టార్ ప్రొడక్షన్సువారి

శారద (హిందీ)

మెహతాబ్ — ఉల్లాస్ — నిర్మల

☘

9—5—45 నుండి,

యిప్పుడు మద్రాసులో నడుచుచున్న

మహారథి కర్ణ

పృథ్వీరాజు — కర్ణ — దుర్గాఖోటే

సాహూమోదక్ — స్వర్ణలత

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో.

స్మాల్ నె 368/44.

వాది: ఆత్తిపల్లి సుందరరామిరెడ్డి

ప్రతివాది: గుర్రా సుబ్బయ్యశెట్టి

యీ నెంబరున వాదుల కింపెనివారు లావాదేవి లెఖమబట్టి దావావేశినందుకు మీకు నోటీసునిమిత్తము తే 10-5-45 దికి వాయిదా వేశియున్నారు గనుక ఆ దినం 10 గం. ఆక్షేపణలను తెచ్చుకొనవలయును. లేనియెడల మీవరోక్షమందు తీర్మానించబడును.

వాదిప్లీడరు. యం. రామస్వామిఅయ్యర్.

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

S. C. 60/1945.

పొన్నూరు లక్ష్మయ్య, రామయ్య, మై॥ గా॥ తల్లి అక్కమ్మ ఫురఫ్ మహాలక్ష్మమ్మ } వాదులు

పిన్నెల్ల రోశయ్య — ప్రతివాది.

వాద్లు ప్రోనోటుదావాలాకు అసలు ఫాయిదాలు రు. 168-1-3 లు రాబట్టుకొనుటకు మీమీద దావావేసి వున్నందున నోటీసునిమిత్తం తే 25-6-45 దికి వాయిదా వేయబడివున్నది. మీకు ఆక్షేపణవున్న యెడల వాయిదారోజు వుదయం 10 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోవలెను.

కావలి 20-4-45 } పసుమర్తి సత్యనారాయణ, బి. ఏ. బి. ఎల్, వాదివకీలు

నెల్లూరు డి. ము. కోర్టులో.

E. P. 638/43. Os 612/30


[illegible] ... వాది

(1) [illegible] వగైరా ... ప్రతివాదులు

పైనెంబరులో వాది ప్రతివాదులమీద పొందిన డిక్రీబట్టి, ప్రతివాదుల రావాలసిన [illegible] గ్రామంలోని స్థిరాస్తి (ఇల్లు ఖాళీస్థలం) జప్తి చేయబడి కొడవలూరు తే 7-5-45 దికి [illegible] నిర్ణయించియున్నారు. [illegible] జరిగి ఉభయులు తెలుపుకొనవలెను.

—[illegible]

వాదుల ప్లీడరు, నెల్లూరు.



నెల్లూరు ముచ్చట్లు

కస్తూరీదేవి విద్యాలయము

శ్రీ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రులవారు పై విద్యాలయమునకు వెయ్యి రూపాయలొసంగ వాగ్దానమొనర్చిరని వినుటకు సంతోషము. పెనక ఈ విద్యాలయ వార్షికోత్సవ సందర్భంలో నాటి అధ్యక్షులు స్వర్గీయ శ్రీనివాసయ్యంగారి మహిళా జిల్లాలో యెక్కడ లేనంత మొత్తాన్ని ఇవ్వగలరేయని శ్రీ శాస్త్రులవారు నాడు వాగ్దానమొనర్చిన విషయాన్ని తిరిగి జ్ఞప్తికి తెస్తున్నాము.

ఆనాడు ఈసంస్థ ప్రాథమిక పాఠశాలగా వుండినది. నేడు హైస్కూలుగా మారినది. కావున శాస్త్రులవారు తమ వాగ్దానమును సార్థకపరచి శ్రీవిద్యాభివృద్ధికి ఇతోధికంగా సాయపడ ప్రార్థన.

* * *

శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డిగారి కొక విజ్ఞాపన: అర్యా,

మూల్యం తీసుకొని అయినా నేటి హైస్కూలు భవనాన్ని తామిచ్చినందువల్లనే విద్యాలయ స్థాపనకు అవకాశ మేర్పడ్డది. అది మరచిపోదగ్గ విషయం గాదు. మరిన్ని తాము తీసుకొన్న విద్యాలయ స్థలముల అమ్మకంవల్ల షుమారు 25 వేల రూ. లాభం వచ్చినది. ఆ లాభాన్ని వెచ్చించి విద్యాలయంలో తమ తల్లిగారి పేరట హాస్టలు గట్టించి చరితార్థులుగాగండి. సుబ్బరాయన్ నరి అన్నట్లు ఆంధ్రదేశంలో స్త్రీ విద్య చాలా కొరతగావుంది. ఎక్కడైనా కొద్దిగావున్నా అవన్నీ మిషనువారి స్కూళ్లేగాని దేశీయులవిగావు. మన సంస్థ కేవలం ప్రైవేటు కమిటీక్రిందవున్న సంస్థ. అదీగాక భారతదేశపు పూజ్యురాలగు మాతా కస్తూరిబా స్మరణార్థం ఏర్పడ్డ స్త్రీ విద్యాసంస్థ. ఆమె పేరుతో భారతదేశమంతటికి యిదొక్కటేసంస్థ. ఇట్టి సంస్థలో తమ తల్లిపేరుతో శాశ్వత భవనముంచడం అత్యంత ప్రధానం.

తమ పెద తండ్రిగారు నిర్మించిన పురమందిరం మీ వంశాని కంతటికి శాశ్వత స్మరణీయం. తమ హయాంలో యీ సంస్థను నిర్మించి తమ తల్లిగారి స్మరణను శాశ్వత మొనర్తురుగాక యని ప్రార్థన.

అవీ-ఇవీ

నెల్లూరుతాలూకా కంచిమూరులో తప్పుడు కుంచాలతో ధాన్యం కొలుస్తున్నారని 4 గురిమీద కేసు బెట్టగా విచారించి నెల్లూరు అడ్డిషనల్ సబ్ మేజిస్ట్రేటు తలా రు 30 ల పంతున జుల్మానా విధించెను.

అల్లూరుపోలీసు మరొక 22 మందిమీద తప్పుడుకుంచాల కేసులుబెట్టియున్నారు. విచారణలోవుంది.

• • •

సెషన్సుజడ్జి కోవూరు విశ్వబ్రాహ్మణుని హత్యకేసులో గత 30 తేదిన ముద్దాయి ముగ్గురికి తలా 6 సం॥ కఠినశిక్ష, వెయ్యేసి రూ. జుల్మానా విధించెను.

• • •

స్టాటిస్టికల్ అసిస్టాంటు అన్నదేవుల రామచంద్రారెడ్డిగారికిబదులు ఆల్ బర్టును వేశారు. రామచంద్రారెడ్డిగారు వంగోలు డిప్యూటీకలెక్టరుచార్జి ఈదినం (4 తేది) తీసుకుంటారట

* * *

తే 1 ది కోవూరు మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం గోపాలరెడ్డి, కోదండరామిరెడ్డిగారల అధ్వర్యాన జరిగింది. ఇక్కడ హైస్కూలు అత్యంత అవసరమే. ఈ విషయంలో సన్నపరెడ్డి వారి కృషి, అందులోనూ కృష్ణారెడ్డిగారి చిరకాల వాంఛ ప్రశంసనీయం

• • •

నెల్లూరుటపూ పిక్కలంగుంటలో హరిజనవాడకు శంకుస్థాపనమహోత్సవం తే 2 ది గోపాలరెడ్డిగారిచే జరుపబడెను.

నెల్లూరు కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ పెదరేషన సాధారణ సభ్యులు యీ నెల 22 తేది సమావేశమై మద్రాసు ప్రభుత్వం యీ మధ్య ప్రకటించిన వ్యవసాయదారుల పన్నుల రైతులకు చాలా కష్టాలు కలిగిస్తుందని దీనిని శాసనం చేయకూడదని, ఇట్టి శాసనం ప్రజాప్రతినిధులే చేయదగునని తీర్మానించిరి.

• • •

నెల్లూరుమండల హిందూమహాసభ ఎన్నికలు ఏప్రెలు 29 తేది పురమందిరమున జరిగినవి. అధ్యక్ష, కార్యదర్శులు మునుపటివారినే ఎన్నుకొనిరి.

• • •

ఏప్రెలు 24 తేది శ్రీ కాయినాట్యమందిరి ప్రారంభోత్సవం జరుపబడింది. సభకు మెట్టం కంకిరెడ్డి, కేసరి వెంకట్రామయ్య, ఆరవభూమి రామచంద్రారెడ్డి, బి. వి. చారిగారలు నాటకసంఘమునుగూర్చి మాట్లాడి సంఘము వున్నతస్థితికి వచ్చునట్లు ఆశీర్వదించిరి. తర్వాత యూనిటీవారు "శ్రీకృష్ణరాయబారము" నాటకమును ప్రదర్శించి విశ్రమించిరి.

• • •

3 రోజుల నోటీసిచ్చి అధికార్ల అనుమతిపొందని ఊరేగింపులు నెల్లూరులో జరుగరాదని కలెక్టరు వుత్తర్వు దండోరా వేశారు. ఇది మూడు మాసాల అమలులో వుంటుంది.

• • •

శ్రీ పెనుబోలు సుబ్బయ్య (కాంగ్రెస్ మాజీ పురపాలక సంఘ ఉపాధ్యక్షులు) చిన్నతమ్ముడు బాలగురుమూర్తి (చెన్నపట్నంలో రేడియో ప్రోగ్రాం అసిస్టెంట్) వివాహానంతరగృహప్రవేశసందర్భంలో 28 వ తేదీన విందు జరిగింది. వందలకొలది పురప్రముఖులు వచ్చారు.

వివాహం చెన్నపురిలోజరిగింది. బాలగురుమూర్తి అర్ధాంగి సౌభాగ్యవతి రంగనాయకి. సకలం వారి అడవలుడు వెంకటసుబ్బయ్యగారి ఏక పుత్రిక.

• • •

కావలిలో పేట్లపేక ఆడుతుంటే రూ 200. రొక్కంతో 4 గురిని అరెస్టుచేసింది అబ్దుల్ ఖాదర్ గారి పోలీసు.

• • •

ఉన్మాదావస్థలోనున్న గునుపాటి పంబెరుమాళ్ల అధికలాభంకేసు రామమూర్తి ప్రభుత్వం విత్‌డ్రా చేసింది.

• • •

వరికొండలో కుప్ప తగులబడ్డది. ఈ వ్యాధి యిక్కడకుగూడా ప్రాకిందన్నమాట.

* * *

తాళ్లపూరి మర్డరుకేసులో రామిరెడ్డి అన్నకొడుకులు ముగ్గురు పరారట. ఇంకా అరెస్టులులేదు.

• • •

జిల్లా వ్యవసాయోద్యోగి రొద్దావారి కుంటుంబం ఆడమన్నట్లు ఆడలేదని వారిమీద పిటీషను బెట్టించారు. విచారణ జరిగింది. ఇంతలో ఆయనకు కంపు కాంక్షనైంది. పాతఅపీనరేవర్యులు. ఇక రెడ్డిగారి కుటుంబానికి అర్థమేముంది? వచ్చిన యినుసామానంతా వారి కుటుంబానికిస్తే ఆకరరేముంటుంది? వివరాలు తర్వాత చెప్పుతాలెంది.

నెల్లూరు బజారుధరలు

పులవలు	తూము 1-కి	11	4	0
పెసలు	(108 శేర్లు)	24	0	0
మినుములు	..	27	0	0

మద్రాసుధర

బంగారం సవర 1 కి (మద్రాస్) 50—12—0

వెండి తు 1 కి 1—5—0

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

Sc. No. 355/1944

మైలవరపు పిచ్చమ్మ ... వాది.

వల్లపురెడ్డి సుబ్బరామిరెడ్డి వగైరాలు ... ప్రతివాదులు

1. వల్లపురెడ్డి సుబ్బరామిరెడ్డి 2. వల్లపురెడ్డి సుబ్బరామిరెడ్డి, 3. వల్లపురెడ్డి రమణారెడ్డి, 4. వల్లపురెడ్డి పిచ్చిరెడ్డి, 5. మైలవరపు వెంకట్రామయ్య - వారి మీమీద [illegible] డామేజస్ దావా రు 251—12—0 లకు దావావేసి వున్నందున మీకు నోటీసు నిమిత్తం తే 12—6—45 దికి వాయిదావేయబడియున్నది. మీకుగల ఆక్షేపణలు వాయిదారోజు ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకోవలెను.

పసుమర్తి సత్యనారాయణ, బి.ఏ.బి.యల్, వాదిప్లీడరు.

లక్ష్మీకాంతంహత్యకేసు

●

ద్వీపాంతరవాస శిక్షలు.

లక్ష్మీకాంతం హత్యకేసులో మద్రాసు హైకోర్టు జెస్టిస్సుబర్డిగారు 3 తేది తీర్పుచెప్పుచూ ముద్దాయిలు 1. వడివేలు, 2. నాగలింగం, 3. త్యాగరాజభాగవతార్, 4. యస్. యస్. క్రిష్ణన్, 6. ఆర్యవీర సేనన్, 7. రాజాబదర్‌గార్లకు ద్వీపాంతరవాసశిక్ష విధించారు. 8 వ ముద్దాయి ఆరుముగాన్ని వదిలేశారు. 5 వ ముద్దాయి శ్రీరాములునాయుడుగారిని ఇదివరకే వదిలేశారు. ఎదురు తిరిగిన అప్రూవర్, జయానందాన్ని క్రి. ప్రొ. కోడ్ 339 సెక్షను క్రింద ప్రాసిక్యూట్ చేయమన్నారు.

వైద్యం

స్వస్థవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు,

ఆయుర్వేదాచార్య.

ఆరయ సదాచారంబే
పరమగుధర్మంబు మరియు బరమార్థంబున్
బరమగు కామంబగుటన్,
బురుషార్థములెల్లనంచె బోధువం బటియోన్
"మంచిపనులవి యెల్లధర్మంబు" లనుచు
సర్వశాస్త్రోక్త తత్త్వనిశ్చయము తెలియ
అవె సదాచారములు మరియవియు లోక
హితము లాత్మహితంబులు నిహము బరము
రాన సదాచారంబును
మాన కనుష్ఠించుచుండు మనుజాడు నిత్యా
నూనాయురార్యారో
గ్యానంద యశంబు"లిందు నందు"న నందున్.

కీ. శే. వియ్యన్నగారి తైలచిత్ర ఆవిష్కరణ

—॥—

శ్రీ కొరా రామమోహనశాస్త్రిగారిచే వ్రాయబడిన కీ. శే. గూడూరి వియ్యన్నగారి తైలచిత్రమును బెజవాడ శ్రీ మృత్యుంజయ ఫార్మసీలో పింగళి లక్ష్మీకాంతంగారు ఏప్రిల్ 21 న ఆవిష్కరించారు. శ్రీ లక్ష్మీకాంతంగారు వియ్యన్నగారు అమృతహస్తులనియు, నిరతాన్న ప్రదాతలనియు, సిద్ధయోగులనియు, పరోపకారమే దేశసేవ ప్రజాసేవఅని వైద్యం చేశారనియు, గొప్పవైద్యుని కుండవలసిన లక్షణములు అహోబిలరావు, వియ్యన్నగార్లలోవున్నవనియు చెప్పిరి. సమ్మేళ రేపిటీసింద జరిగినది. తదుపరి విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను ఇష్టాగోష్ఠిసభ జరిగినది. అందు కాటూరి వెంకటేశ్వరరావుగారు వియ్యన్నగారిని స్మరిస్తూ పద్యములు చదివిరి.

శ్రీ పాటిబండ్ల మాధవశర్మ, వేదాంతం శ్రీనివాసాచార్యులు, ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, పురాణం కుమారరామవశాస్త్రి, ప్రకాశచంద్రశతపతి, పసుపులేటి కృష్ణమూర్తి, సోమరాజుపల్లి వెంకట్రామయ్య గార్లు ఉపన్యసించిరి.

శ్రీ పెమ్మరాజుగారి కృతజ్ఞతతోను, అధ్యక్షుల సమీక్షావాక్యములతోను సభముగిసింది.

శ్రీ కస్తూరీదేవి బాలికోన్నత విద్యాలయము

శ్రీ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రులవారు పై విద్యాలయమునకు రు 1000 ఇను, నైబరికి ఇమ పుస్తకాలను సొసంగ వాగ్దాన మొనరించినందులకు సదా కృతజ్ఞులము.

—కార్యదర్శి.

★ భీమాఏజంట్ల సంరక్షణ : ఆంధ్రభీమునిప్రతిజ్ఞ

ప్రారంభోపన్యాసం

ధనముతో సన్నిహిత సంబంధముకల మానవ వర్గమున కెల్లరకు ఈ భీమా వ్యాపారముతో పని ఉండితీరును. కేవలము వేదాంత వాసనతో మునిగి తేలిన మన దేశమున ఇట్టి సంస్థలు పెరిగి బహుళ వ్యాప్తియైనను వాని వికాసమునకు అందరు అవకాశము పొందగలుగుటకు అనేక కారణములు కలవు. వీన్ని మొన్నటిదాక ఇట్టి సంస్థలలో కొరతనమువారి పెత్తనము ఉండవలసినంత శేషించుటచే ఎటుమాటి నను పుట్టగొడుగులవలె పాటమరించి అంతలో అంత రూపుమాపి సంస్థలో వర్ధములలో ఇంతదాక ఈ వర్గమునకు (ఏజంట్లకు) కాస్తయిందు రక్ష నిష్పక్షపాతమును ఏమరపాటులేక పిరు మానసములుగా పెరిబుర్ర కార్యరంగమునకు తెచ్చి ఒక ఆకారము ఇచ్చుటలో ప్రధాన వహించుటయందు; తన్మూలమున మీ జీవితములో కొంగ్రొత్త శోభను ఆపహిల్లునట్లయు; అద్దాని అనతి సంస్థకు బలమును పొసగునట్లయు విశ్వసింతును.

ఇది పెద్దకళ్ళ

ప్రారంభోపన్యాసం

ధనముతో సన్నిహిత సంబంధముకల మానవ వర్గమున కెల్లరకు ఈ భీమా వ్యాపారముతో పని ఉండితీరును. కేవలము వేదాంత వాసనతో మునిగి తేలిన మన దేశమున ఇట్టి సంస్థలు పెరిగి బహుళ వ్యాప్తియైనను వాని వికాసమునకు అందరు అవకాశము పొందగలుగుటకు అనేక కారణములు కలవు. వీన్ని మొన్నటిదాక ఇట్టి సంస్థలలో కొరతనమువారి పెత్తనము ఉండవలసినంత శేషించుటచే ఎటుమాటి నను పుట్టగొడుగులవలె పాటమరించి అంతలో అంత రూపుమాపి సంస్థలో వర్ధములలో ఇంతదాక ఈ వర్గమునకు (ఏజంట్లకు) కాస్తయిందు రక్ష నిష్పక్షపాతమును ఏమరపాటులేక పిరు మానసములుగా పెరిబుర్ర కార్యరంగమునకు తెచ్చి ఒక ఆకారము ఇచ్చుటలో ప్రధాన వహించుటయందు; తన్మూలమున మీ జీవితములో కొంగ్రొత్త శోభను ఆపహిల్లునట్లయు; అద్దాని అనతి సంస్థకు బలమును పొసగునట్లయు విశ్వసింతును.

ఇది పెద్దకళ్ళ

ప్రారంభోపన్యాసం

ధనముతో సన్నిహిత సంబంధముకల మానవ వర్గమున కెల్లరకు ఈ భీమా వ్యాపారముతో పని ఉండితీరును. కేవలము వేదాంత వాసనతో మునిగి తేలిన మన దేశమున ఇట్టి సంస్థలు పెరిగి బహుళ వ్యాప్తియైనను వాని వికాసమునకు అందరు అవకాశము పొందగలుగుటకు అనేక కారణములు కలవు. వీన్ని మొన్నటిదాక ఇట్టి సంస్థలలో కొరతనమువారి పెత్తనము ఉండవలసినంత శేషించుటచే ఎటుమాటి నను పుట్టగొడుగులవలె పాటమరించి అంతలో అంత

ధనముతో సన్నిహిత సంబంధముకల మానవ వర్గమున కెల్లరకు ఈ భీమా వ్యాపారముతో పని ఉండితీరును. కేవలము వేదాంత వాసనతో మునిగి తేలిన మన దేశమున ఇట్టి సంస్థలు పెరిగి బహుళ వ్యాప్తియైనను వాని వికాసమునకు అందరు అవకాశము పొందగలుగుటకు అనేక కారణములు కలవు. వీన్ని మొన్నటిదాక ఇట్టి సంస్థలలో కొరతనమువారి పెత్తనము ఉండవలసినంత శేషించుటచే ఎటుమాటి నను పుట్టగొడుగులవలె పాటమరించి అంతలో అంత

ఆంధ్రభీమునిపదగు శ్రీ గజ్జెరంగయ్య నాయుడుగారి అధ్యక్షతన ఏప్రిల్ 28, 29 తేదులలో వీరాలలో పదియవ ఆంధ్ర దేశీయ భీమా ఏజంట్ల మహాసభ జయప్రదంగా జరిగింది. శ్రీ రా. సా. మూని గోవిందరాజులు శెట్టిగారు ప్రతినిధులకు స్వాగతమిచ్చిరి. శ్రీ తిరుపూరి రామయ్యశెట్టిగారు సభను ప్రారంభించిరి. పార్శ్వమునుండేకులు సభకు సందేశములను పంపిరి.

రామకృష్ణమిల్స్

స్వదేశీస్టోర్స్

ట్రంకురోడ్డు — నెల్లూరు

అందరి సమయోచిత మైన వస్త్రములు అన్ని పరిమాణములలో అందరి అందుబాటులో నుండులాగున ఏర్పాటుచేసినాము. విలువగల వస్త్రములకు మా నమ్మకమును గమనించండి.

రాయవరపు శంకరయ్య & సన్స్

ప్రొప్రయిటర్స్

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



పెంట్రుకల రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, పెంట్రుకల మొవ్వల్లను గట్టిపరచును. శిరోజములకు అంద మును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమొనికు సౌఖ్యమొసంగి స్వస్థపరచును.

ఓహో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకము నగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందము నొందుడు.

సువాసన వాసగుటయందు అసమాన ప్రఖ్యాతి వికాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిచోట్లు మీ చేరుమాటై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభప్రమైన అత్యుత్తమమైన సబ్బులు.

Sole Agents: Anglo-Indian Drug & Chemical Co., Bombay 2

ఆర్థికాభివృద్ధికి ఏజంట్లు ఎంతో తోడ్పడుచున్నారు. ఏజంట్లు లేనిచో ఏ భీమా సంస్థయు ఇంతటి అభివృద్ధిని పొందలేదు. ఏజంట్లు ఎంతో కష్టపడి ఎన్నో ఇబ్బందులకోర్చి ప్రజలకు భీమా ప్రాముఖ్యతను తెలిపి భీమాలు చేయించి సంస్థలకు ఆదాయమును పెంపొందింపజేయుచున్నారు. ఇట్టి ఏజంట్లకు ఎన్నో కష్టనష్టములు కలుగుచున్నవి. ఏజంట్లు ఎన్ని కష్టములకోర్చి భీమాలు చేయించినను కొన్ని సంవత్సరములు వాయిదాలు చెల్లించిన పిమ్మట పాలసీలు రద్దుపడుచున్నవి. ఇట్టి రద్దుపడిన పాలసీలకు ఏజంట్లకు ఎట్టి కమీషనును ఇవ్వబడుటలేదు. ఏజంట్లు ఎంతో కష్టపడి భీమాలు చేయించినను వారికి ఎట్టి ప్రతిఫలమును లభించ

బొంబయి యేజంటు

బొంబాయిలో మాదుంగమ్యాన్షన్ పెజ స్ట్రీవారివద్ద జమీన్ రైతు విడి కాపీలు లభించును.

—మేనేజరు.

జమీన్ రైతు

4—5—45 :: శుక్రవారం

రాయలసీమ తత్వం.

ఆంధ్రవిశ్వ విద్యాలయంపట్ల రాయలసీమ చూపు వైముఖ్యం ఆంధ్రసోదర, సోదరీమణు లందర్నీ కలవరపరిచింది. చెన్నపట్నం ఆంధ్ర విజ్ఞానసమితి సభలో 26 వ తేదీన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, మాగంటి బాపినీడు గారల ప్రసంగములలో ఈ కలవరమే ప్రతి ధ్వనితమైనది. ఆంధ్రుల మనస్తత్వంపై వ్యాఖ్యానాలు వెల్వడినవి. లేనిచో రాయలసీమ తత్వంపై విమర్శలు జరుగుతవేమో:

రాయలసీమతత్వం మనకు గిట్టకపోవచ్చు కాని అందులో అర్థంకాని సంగతి ఏమీలేదు. ఈనాటికింకా స్కాట్లండు జాతీయ పోరణి చూడండి. 'స్కాట్లండు ప్రజలచే ఎన్నుకొన బడిన శాసనసభ్యుడు 'ఇంగ్లీష్ ప్రభుత్వానికి' దాసుడై వుండనేల? ఇకమీద స్కాట్లండు శాసనసభకే బాధ్యతవహించే స్కాటిష్ ప్రతినిధులుండడం సబబు' అని ఇటీవలనే ఒక స్కాట్ లండన్‌లో ప్రకటించిన విషయం అందరం ఎరుగుదుము. రాయలసీమ తత్వానికీ ఈ స్కాట్ చిత్తవృత్తికీ మూలం ఒకటే.

సర్కార్లపై ద్వేషం రాయలసీమలో ఇందు మించుసర్వవ్యాప్తం. ఆంధ్రుణ్ణిగిచ్చు, సంగీతం పుట్టుకొస్తుందన్నాడు హరీంద్రనాథుడు. రాయలసీమవానిని కదిలించుచూడు, సర్కార్లవారిపై ఆ ప్రాంతీయులకు సర్వసాధారణంగా నిండి వివికీకృతమైవుండే ద్వేషనిలయం ప్రత్యక్షమవుతుంది.

సర్కార్ జనం అంత దుర్మార్గులా? ఏమో: రాయలసీమయంలు జనవాక్యం అది. ఇదంతా శ్రీబాగ్ ఒడంబడికకు పూర్వపుకథ. శ్రీబాగ్ ఒడంబడిక అనంతరం, సర్ విజయకృష్ణ అనంతరం, శ్రీయుతులు కల్లూరి సుబ్బారావు కోటిరెడ్డి(ఇప్పుడువీరిదోరణి సువిదితంకాలేదు) ఘూలా నారాయణస్వామి ఇత్యాదుల ఎందరో మహానుభావుల కృషిఫలంగా, తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణ పూర్యమాయనీ, (సర్కారాంధ్రుడు శ్రీలతివారి దీక్షా ఫలమేగదా ఇది:) సర్కారాంధ్రుల యెడ రాయలసీమవారికిగల ద్వేషం పోయింది. కాని వైముఖ్యం ఇంకా పోలేదు. ఒక రాగాన సులభంగాపోదు.

రాయలసీమకు మద్రాసు విశ్వవిద్యాలయం ఏం ఒరిగించింది? అన్న ప్రశ్న ఆ సీమవాసు లను ఆటే బాధించదు. సర్కార్లపై, వాటితో సమేకమైన తమవారిపైగం ధిక్కారభావం తోనే రాయలసీమ వాసులు మద్రాస్‌పంక జూచినారు. ఇప్పుడిక కర్తవ్యం సర్ కట్టమంచి రామలింగారెడ్డి, సర్ విజయా, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారలు రాయలసీమకువెళ్లి, సర్కార్ల సుహృద్భావాన్ని ఆ ప్రాంతీయులకు నచ్చచెప్పి, సర్వస్వతంత్ర ప్రపంచంలో వారికి నాయకత్వాన్ని గ్యారంటీ చేయవలెనన్న గోపాలరెడ్డిగారి సూచన సర్వో క్తమైనది. విశ్వప్రయత్నంచేసి, రాయలసీమను ఆంధ్రవిశ్వవిద్యాలయావరణంలోకి తప్పక తీసుకరావలెను.

'ఒకరిమేల్ తనమేలనెంచే నేర్పరికి మేల్ కొల్లలోయ్!'

సంపాదక లేఖలు:

'జమీన్ రైతు' సంపాదకులకు

నమస్కారములు. మీపత్రిక ప్రజలకు కమ్యూనిస్టులుచేయుచుండిన దుండగాలను చక్కగా విశదపరచుచున్నది. మాజిల్లాలో కమ్యూనిస్టుల ఆధ్వర్యాన మొన్న 19 వ తేదిన పెదుగోసిలో జిల్లా రైతుమహాసభ జరిగింది. ఆసభలోనే జిల్లాప్రాతినిధ్య మహాసభ ఒకటి జరిగింది. కొమ్ము తిరిగిన కమ్యూనిస్టులగు పుచ్చలపల్లివారు, వావిలాలవారు, టి. నాగిరెడ్డిగార్లను జిల్లాకాంగ్రెసు అసెంబ్లీ కార్యవర్గ సభ్యులను, జిల్లా రైతుసంఘ అధ్యక్ష సంపూర్ణ్యజయను అగు శ్రీ యాలూరి స్వామిరెడ్డిగారు ఆహ్వానించారు. ఈవిధముగా గోముఖ వ్యాఘ్ర వేషాలు వేసి, అసెంబ్లీ కార్యవర్గ సభ్యులుగానుండి కమ్యూనిస్టుపార్టీ ప్రాతినిధ్యమును ఎక్కువచేయుటకు పంచమాంగదళ నాయకత్వమునకు బద్ధకంకణులైనారు.

జిల్లా ప్రాతినిధ్యమహాసభకు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, శ్రీ యలా. శంకరరెడ్డి (కాంగ్రెసు టిక్కట్టుతో ఎన్నుకోబడిన యం. యల్. సి. మెంబర్) శ్రీ కైప సుబ్రహ్మణ్యశర్మగార్లు ఆహ్వానింపబడ్డారు. శ్రీ రావుగారిని అధ్యక్షులుగను, శ్రీ రెడ్డిగారిని ప్రారంభకులుగను శ్రీ శర్మగారిని ఉపన్యాసకులుగను నియమించారు. అమాయకులగు ప్రజలు, రైతాంగము కాంగ్రెసు ఆధ్వర్యాన జరుపు రైతుమహాసభయేనని శ్రీ కైప సుబ్రహ్మణ్యశర్మ, శ్రీ వాయకంటి శంకరరెడ్డి మున్నగు అనుంతిత కాంగ్రెసువాదులే సభకు పోయినారని హాజరైనారు. కాంగ్రెసువాదులు కొందరు తాము కాంగ్రెసువాదులమని మరచి రైతుమహాసభకు హాజరయ్యారు. శ్రీ శర్మ, శ్రీ రెడ్డిగార్ల అభిప్రాయాలు చక్కగా వివరముకాలేదు. రాము కమ్యూనిస్టుసభలకు హాజరవటములో మరి అర్థము లేదు. ఇకనైన శ్రీ కైపవారు, నాయకంటివారు కండ్లు తెరిచి తమ నిజతత్వాన్నిగ్రహించ కలుగుతారేమో? వారు బహుశః కమ్యూనిస్టులు కేవలము కాంగ్రెసు వాదులవంటి అమాయకులనుకున్నారేమో?

శ్రీధర శేషశర్మ

జిల్లా కాంగ్రెసుకార్యాలయం, నంద్యాల.

పరాశ్రయులు

కృష్ణాపత్రిక 'పరాశ్రయ' సంపాదకీయానికి కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణగారు 14-2-45 ప్రజాశక్తిలో సమాధానంవ్రాసి వారినోరు మూయించినట్లు కామ్రేడ్సు ప్రచారం సాగిస్తున్నారు.

గుమ్మడికాయ దొంగలెవరంటే బుజాలు తడుము కొన్నట్లుగా కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణగారు 14—2—45 ప్రజాశక్తిలో "సత్సంప్రదాయాలను పట్టుకొమ్మయను కృష్ణాపత్రిక యదార్థ పరిస్థితులను మరుగుపరచి స్వతంత్ర మార్గాన్ని వదలి కమ్యూనిస్టులమీద విరుచుకపడింది" అని ఆగ్రహపడుతున్నారు. "రష్యాపై ప్రాణాలు నిలుపుకొన్న కమ్యూనిస్టులు యుద్ధానంతరం రష్యా ఇండియాకేకో వరగబెట్టుతుందని పీరి ఆశ" ఇది కమ్యూనిస్టులకు కృష్ణాపత్రిక ఇచ్చిన హెచ్చరిక. ఇది వినుటకపరు లు. అవమానకరమైందట, విషప్రచారానికి తలయొగ్గిందట, అబద్ధాలకు దిగిందట, సాహసమట, ఈ సాహసకృత్యమును ప్రజలు సహించరాదట, కృష్ణాపత్రికను బహిష్కరించాలని ఉద్దేశ్యంకాబోలు. ఇట్టి నీచపుకూతలకు దిగిన దీటతన వాదమును బలపరుచుకొన్నాడా? అంటే అదీలేదు. చూడండి: కృష్ణాపత్రిక సత్సంప్రదాయాలకు పట్టుకొమ్మట, అవ్వాలకు విషప్రచారానికి దిగిందట. ఎంతసొగసైన మాటలు పొందిక.

అది అట్లాఉండినా "రష్యాపైప్రాణాలు నిల్పుకొన్నారు కమ్యూనిస్టులు" అను కృష్ణాపత్రికవ్రాతను అబద్ధమని ఆగ్రహిస్తారొకసారి. మరొకసారి తూడా తప్పకుండ యధార్థమంటారు. ఈ కామ్రేడు గారి వాదనచేసిచూస్తే మైమరచి స్మృతితప్పిన పాంథుని గతి గుర్తుకువచ్చును.

ఈ ఒక్కవ్యాసంలోనే ఔనన్నదానిని కాదంటాడు కాదన్నదానిని ఔనంటాడు. ఇట్టి విచిత్రవాదికుడీ కామ్రేడ్. అబద్ధమో నిజమో బరకాయమార్చి ప్రజల్ని బుట్టలో వేసికోదలంచే గొప్ప రాజకీయవేత్త.

హిందూ మహమ్మదీయైక్యతకై పరితపిస్తూ ప్రజాపోరాటానికి వెనుకాడే కాంగ్రెసుని తన్నాయకుని గాంధీని పడతిట్టిన ఈ కమ్యూనిస్టులు రష్యా ఆదేశించిన అనుశాసనమే ఐక్యతే మా ప్రాణమంటూ జాతీయనాయకులు అరాజకవాదులంటూ నిగ్గుపేరని తిరుగుచున్నందులకుమాత్రం మెచ్చవలసినదే. సిగ్గు విడియం, సిరినియమం, హద్దూపద్దూ లేకుండా మాట్లాడుతూ రష్యాచూపిన మార్గంలోనే కమ్యూనిస్టు పార్టీలు కృషిచేస్తున్నాయి" అని ఢంకాబజాయించే మన కామ్రేడ్ ఆదేమాట అన్న కృష్ణాపత్రికమీద కోపపడతాడు ఎందుకో పాపం:

అవనిగడ్డ, 28-4-45. } కూమాటి కోటేశ్వరరావ్.

శత్రుపక్షం

మీరు మాకు యిచ్చుచున్న ప్రోత్సాహమునకు చాల సంతోషము. మీ పత్రికవలన కమ్యూనిస్టులకు మంచిదెబ్బ.

చూడండి వీరిచర్య. ఏప్రెల్ 9 తారీఖున ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ఎసెంబ్లీ ఏలూరునందు ఒక మీటింగు పెట్టినారు. మీటింగు చాలాబాగాజరిగింది. దానికి 'ప్రజాశక్తి'లో చాలా అసహ్యంగావ్రాశారు. సభకు 200 మందే వచ్చినారని తాము పెట్టిన సభకు 800 మంది వచ్చినారని ప్రకటించుకొన్నారు. చివరకు ఈ కమ్యూనిస్టులసభకు కాంగ్రెసు సభకువచ్చిన జనసంఖ్యలో 1/4 వంతు కూడా రాలేదు. కాంగ్రెస్‌వారు అవతలకు కొంతమంది రాలేదని ప్రోగుచేసి కమ్యూనిస్టులను కొట్టించి కమ్యూనిస్టు ఆఫీసుపైకి దండయాత్ర పంపినారని వ్రాలిచుకున్నారు. ఈ విధంగా ప్రకటించుకుంటే ప్రజలకు తమపై ఆసక్తి వచ్చునను కున్నారు అప్పష్టహీనులు: కల్లూరు చంద్రమౌళి గారిని మాగంటి బాపినీడుగారిని పట్టుకొని వాళ్లమీద దుష్ప్రచారంచేస్తూ ప్రజాశక్తిలో వ్రాశారు.

ఇవంతా శత్రుపక్షంగాక వాత్సల్యమా? ఇంకా ప్రజాశక్తిని దినపత్రికగా చెయ్యమని గవర్నమెంటులో చెప్పమని దేవురించుచున్నారు. ఎవరయ్యా అట్లా చేసేది? కాని యింకనయినా కామ్రేడ్సు దుష్ప్రచారం మానుకుంటే, దేశంలో కాస్త విలువదొరుకుతుంది.

ముకాం: మంతెనవారిపాలెం 29—4—45. } కుంచెన వెంకటరామాకృష్ణంరాజు, విద్యార్థి కాంగ్రెస్‌సంయుక్త కార్యదర్శి.

ఒక పార్టీప్రముఖుని రాజీనామా.

శ్రీ కృష్ణా (భారత)కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి గారికి:

తిరువూరు తాలూకా గొల్లమండల కాపురస్తుడు తిరువూరు తాలూకా Whole time worker భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యుడునైన పానంగుల పాటి వెంకటసర్వయ్య వ్రాసిపంపిన రాజీనామా. అయ్యా.

కమ్యూనిస్టుపార్టీ రాజకీయములు ఒక్క జాతీయ వంచనకరములును దేశద్రోహకరములనే నమ్మకము నాకు దృఢముగ కల్గినకార్యమున ఇందు మూలముగా నాసభ్యత్వమునకు రాజీనామాయిచ్చుచున్నాను. కనుక స్వీకరించండి.

గొల్లమండలం 27—4—45 } భవదీయుడు పానంగులపాటి వెంకటసర్వయ్య.

బొంబయి వార్తలు:

5-వ బొంబయిరాష్ట్ర ఆంధ్రమహాసభ

ఆంధ్ర యువజనసంఘ యాజమాన్యమున బొంబయిలో త్వరలో "5-వ బొంబయి రాష్ట్రాంధ్రమహాసభ" జరుగును. ఈ మహాసభకు వివిధ రాష్ట్రాంధ్రులుగూడ ఆహ్వానింప బడుచున్నారు. ఈ మహాసభకు సర్. విజయరాఘవాచార్యులుగారో, డాక్టర్ సర్. సి. ఆర్. రెడ్డిగారో, లేక సర్. ఎస్. రాధాకృష్ణయ్యగారో అధ్యక్షత వహింతురని తెలియవచ్చుచున్నది. ఈ మహాసభకు శ్రీ బుర్రా వేంకటప్పయ్యగారు I.C.S. శ్రీ ఉపద్రష్ట నారాయణరావుగారు B.S.E.(Edin) దివాన్‌బహదూర్ శ్రీ విఠల్ కాయన్నగారు J. P. శ్రీ డి. సత్యనారాయణగారు A. G. E. శ్రీ సూరత్తు వేణుగోపాలరావుగారు A. C. N. A. శ్రీ కూర్మా రాజగోపాలస్వామిగారు M. A. (Cant) F.G.S. (London) శ్రీ దిట్టకవి కాంచయ్యగారు M. A. (oxon) శ్రీ పొత్తూరి వెంకటనారాయణగారు, శ్రీ భైరవరసు హనుమంతరావుగారు, శ్రీ వావిలి నాగేశ్వరరావుగారు, శ్రీ S. L. లింగాగారు B. A., L. L. B, శ్రీ నారాయణరావుగారు,పుపాలగారు, శ్రీ యం. భీమసేనరావుగారు B. A., L. L. B, B. Com., శ్రీ తాతా శ్రీరాములుగారు, శ్రీ అత్యంసూర్యంగారు B. A., D. Com. శ్రీ వి. అప్పారావుగారు, శ్రీ మాదిరెడ్డి ఉమాపతిరావుగారుఆహ్వానసంఘసభ్యులు.

బొంబాయి ఆంధ్ర యువజనసంఘము మేనెల 6 తేదీ ఆదివారమునాడు సాయంత్రం 6 గంటలకు వివాహ మందిరమున 5 వ బొంబాయిరాష్ట్ర ఆంధ్రమహాసభకు స్వయంసేవకుల నెన్నుకొనుటకును, తదితర ముఖ్యవిషయముల చర్చించుటకును సమావేశమగును.

బొంబాయిలో రెండు కొత్తఆంధ్రసంఘాలు

ఈమధ్య బొంబాయిలో శ్రీ ఉపద్రష్ట నరసింహారావుగారి యాజమాన్యమున రెండు కొత్త ఆంధ్ర సంఘాలు బొంబాయినగర తెలుగుకార్మికుల నిమిత్తమై "వర్లీఆంధ్రజనసంఘము" "పరేల్-నయగావ్ ఆంధ్రజనసంఘ"మను పేరిట స్థాపించబడ్డాయి. శ్రీ గోవిందరాజుల రాఘవరావు M. A. గారి అధ్యక్షత ప్రారంభోత్సవము జరిగినది. ప్రారంభోత్సవమున ఈ సంఘాల స్థాపకులైన శ్రీ ఉపద్రష్ట నరసింహారావు M.A.,L.L. B. గారు, బొంబయి ఆంధ్రయువజనసంఘ కార్యదర్శులు శ్రీ మాదిరెడ్డి ఉమాపతిరావుగారు, బొంబాయి వర్కర్సుసంఘ కార్యదర్శులు శ్రీ రాయపల్లిగారు. శ్రీ వంగిపురం వేంకట వరదాచార్యులుగారు, శ్రీ యార్లగడ్డ మల్లికార్జునరావుగారు, శ్రీ వంచెత్తు పార్వతీశంగారు, శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారు ఉపన్యసించారు. ఆయాప్రాంతమందలి తెనుగువారంతా వచ్చి సభను విజయవంతమొనర్చారు.

బొంబాయి ఆంధ్రమహాసభవారు, శ్రీరామనవమి మహోత్సవాన్ని చాలా శోభావంతముగా నాటకములతోను, హరికథలతోను, పాటకచేరీలతోను జరిపిరి..

కల్యాణ్

కల్యాణ్ ఆంధ్రసంఘము – గ్రంధాలయమువారు శ్రీ రామనవమి మహోత్సవము తొమ్మిదిదినములూ గానసభలతోను, హరికథలతోను, నాటకములతోను చాలా విజయవంతముగా చేశారు.

ఒరిస్సా ఆంధ్రుల కడగండ్లు

బి. సదానందమూర్తి,
(రాష్ట్రీకరాంధ్ర ప్రచారకుడు).

1936 వ సం॥ములో ఒరిస్సారాష్ట్రం యేర్పడింది. గంజాం, కోరాపుట్టి జిల్లాలను, విశాఖపట్టణం జిల్లాలోని యేజన్సీ ప్రాంతమును జయపూర్ సంస్థానాన్ని ఒరిస్సారాష్ట్రంలో కలిపివేశారు. ఈ ప్రాంతము యేర్పడ్డానికి, పర్లాకిమిడి మహారాజాగారు ఎక్కువగా కృషిచేశారు. రాష్ట్రసంపాదనకై లండన్ వరకువెళ్లి రాష్ట్రమును సంపాదించిన మహారాజా నేడు ఒరియాలకు అంటరానివారైనారు. వీరిని, ఎదిరించిన ఒరియాపత్రికలంటూ లేనేలేవనిచెబితే అతిశయోక్తికాదు.

అన్యాయముగా ఒరిస్సాలో చేర్పబడిన బరంపురం, ఛత్రపురం, పర్లాకిమిడి, గుణుపురం, రాయగడ, జయపుర ప్రాంతములలో స్థిరవాసులైయున్న ఆంధ్రులు పరకాయిని బోయేవారుగా ఒరియాంచే లెక్కింపబడుచున్నారు. ఉద్యోగము కావాలన్నా, వ్యాపారం చేసుకోవాలన్నా, తుదకు విద్యార్థి చదువుకోవాలన్నా, "డామిసైల్ సర్టిఫికేటును" పొందాలి. ఇక్కవాలక "డామిసైల్ సర్టిఫికేటును" కోరే ఆంధ్రునకు మద్రాసు రాజధానిలో, ఒకసెంటు భూమివున్నా, యిల్లువున్నా, ఒరిస్సాలో వుద్యోగం లభించదు. వ్యాపారం చేసుకోవడానికి వీల్లేదు-తుదకు విద్యార్థి చదువుకోడానికికూడ నోచలేదు. మద్రాసు రాజధానిలో స్థిరాస్తిలేనివారైన ఆంధ్రుడు వుద్యోగాన్ని సంపాదించాలని, ఈ సర్టిఫికేటును కోరితే, వుద్యోగం గడువుదాటిన మర్నాటికిగాని సర్టిఫికేటు లభించదు. ఆంధ్రప్రాంతాల్లోవుండే తెలుగు వుపాధ్యాయుల్ని క్రమంగా తీసివేస్తున్నారు 1886 వ సం॥ వరకు తెలుగు కోర్టుభాషగావున్న ప్రదేశాల్లో తెలుగుభాషకి స్థానంలేకుండాచేశారు.

ఈ యుద్ధంలో జల్లోనే మద్రాసు, హైద్రాబాదు ప్రభుత్వంవారు (Water Power) జలసంపత్తిని వుపయోగించుకొని, ఆయాప్రాంతములలో నివసిస్తూవుండే ప్రజల ఆర్థిక సౌభాగ్యాన్ని పెంపొందిస్తున్నారు. ఒరిస్సాప్రాంత ఖనిజ, అటవీ, జలసంపత్తులు సమృద్ధిగా గలిగియున్నది. ఈ సహజసంపదను ప్రజల సౌభాగ్యానికై వుపయోగించే ప్రయత్నాలు రాష్ట్రమేర్పడి 9 సంవత్సరాలైనా జరుగలేదు. మచ్చుకి, జయపూర్ సంస్థానవిషయమై చూద్దాం. ఈ సంస్థానాన్ని వైశాల్యంలో తిరువాన్కూరు సంస్థానంతో పోల్చవచ్చును. నాగావళి, వంశధారానదులు గలదిగను, మాచ్‌ఖండ్‌లాంటి జలపాతం గలిగియు మైకావంటి ఖనిజసంపదవుండియు. వాటిని వుపయోగించుటకై ఒరిస్సా ప్రభుత్వంవారు యెట్టి ప్రయత్నాన్ని నేటివరకు చేయకపోవడం శోచనీయం. వైపెచ్చు, మాచ్‌ఖండ్ జలపాతాన్ని ప్రజల సౌభాగ్యానికై వుపయోగించాలని, శ్రీ విక్రమదేవవర్మగారు చేసిన ప్రయత్నాన్ని దెబ్బగొట్టారు. నేటికికూడా అనేక యిబ్బందుల్ని కలిగిస్తున్నారు.

1945-46 వ ఒరిస్సాబడ్జెటు రు 8,68000 లోటు చూపింది. అన్యాయంగా ఒరిస్సాలో కలుపబడిన ప్రాంతాల్ని తిరిగి మద్రాసులో చేర్చాలని ఆంధ్రప్రపంచమంతా ఘోషించాలి. అట్లా జరుగకపోతే నేడు ఒరిస్సాలోవున్న ఆంధ్రప్రజ, ఆర్థికంగానైతే నేమి, వైజ్ఞానికంగా అధోగతిపాలౌతారు. మానవ కల్యాణానికై ప్రయత్నించే జయపురం మహారాజాగారిని, వారి ప్రయత్నాల్ని ఒరిస్సానాయకులు శంకిస్తున్నారు. ఈ ఒరియా దుష్ప్రచారాన్నిఆంధ్రులంతా యెదిరించాలి.

మంచిస్లీపేట

యిది ఖర్మా కాందిశీకులగ్రామం. యిక్కడి ప్రజలకు యిండ్లులేక దారాలవస్థ పడుతున్నారు. కాబట్టి గవర్నమెంటు తగుశ్రద్ధతీసుకొని వీరికితగిన వసనసౌకర్యం చేస్తే గ్రామంలో మార్పువచ్చి ప్రజలు కొంత సుఖపడగలరు.

పి. టి. నాయుడు,
వజ్రపుకొత్తూరు ఖర్మాకాందిశీక సంఘప్రెసిడెంటు.

జోషీముఠా దైవభక్తి!

ప॥గో॥ జిల్లా చింతలపూడి తాలూకా ధర్మాజీగూడెంలో 20-4-45 ది శ్రీరామాలయంలో శ్రీరామనవమికి కల్యాణం అతివైభవంగా జరిగింది. సాయంత్రం దేవుని వూరేగింపు బయలుదేరింది. దేముని విగ్రహంతోపాటు గాంధీ మహాత్ముని పటం పెట్టారు. తోరణాలతో జాతీయ జండాలతో బండిని బాగా అలంకరించారు. వూరేగింపుముందు హరిజనులు కోలాటం అద్భుతంగా వేస్తున్నారు. మేళతాళములతో వూరేగింపు పూర్తి అవబోయేసమయంలో జోషీముఠావారు దేవునిముందుకు హాజరై నులేలావచ్చారని ప్రజల్లో ద్వేషాన్ని పురికొల్పిరి. బండికి మా ఎర్రజెండాకూడా కట్టాలి. మాకుమాత్రం దేవుడు లేడాయని కేకలువేయుచూ కర్రలతో వూరేగింపు ప్రజలమీదకు దౌర్జన్యంగావెళ్లారు. ఎట్టి పరిస్థితులలోను ఎర్రజండా జాతీయజండా ప్రక్కన కట్టుటకు వీలులేదనియు దానికి దీనికి పొత్తుకుదరదనియు నిరాయుధులయిన వూరేగింపు ప్రజలు ఖచ్చితంగా చెప్పారు. ఇంతలో పోలీసులు, గ్రామాధికార్లు, గ్రామపెద్దలు, అక్కడకువచ్చి బండికి ఎర్రజండా కట్టకుండా జాగ్రత్తగాకాపాడుతూ బండిని దేవాలయం దగ్గరకు సురక్షితంగా చేర్చారు.

—గద్దె విష్ణుమూర్తి.

యువజన కాంగ్రెస్

రాష్ట్రజనరలుబాడీ మీటింగు.

ఏప్రిల్ మాసాంతమునకు యువజనకాంగ్రెసు నిర్మాణముజరిగి ఒకసంవత్సరము పూర్తిఅయినది. యిప్పటివరకు ప్రజాసామాన్యమునుండి మనకు వచ్చిన ఆదరణ వుత్సాహం, సహాయం, సహకారం, యువజనకాంగ్రెసు ఆశయాలు, కోరికలు, కార్యక్రమం యెంత న్యాయమైనవో రుజువైనది. ముఖ్యంగా రాష్ట్రకాంగ్రెసు అసెంబ్లీనుండి వచ్చిన సహకారం ప్రశంసనీయము.

కొన్నిజిల్లాలలో సరైన సంఘనిర్మాణము జరగలేదు. సంఘమును ప్రజాబాహుళ్యసంస్థగా తయారు చేయుటకు యిప్పుడు మనం హెచ్చుగాకృషిచేయాలి. రాజకీయవాతావరణం రోజురోజుకీ మారుతూవుంది. జాతీయనాయకులు యింకా బందీలే. కొందరు నాయకులు పదవివ్యామోహం చూపెట్టుతున్నారు. సామ్రాజ్యప్రభుత్వం నశ్లవించవలయుని.

ఈ పరిస్థితులన్నీ సమగ్రంగా చర్చించుకొని, తదనుగుణ్యంగా మన ప్రణాళిక నియమావళిని సర్దుబాటు చేసుకొని పనిచేయుట యెంతేని యవసరం. కనుక ఈనెల తే 10, 11 దుబ్బలు విస్సన్నపేటలో రంగాగారి రైతాంగ విద్యాలయములో రాష్ట్ర యువజన కాంగ్రెసు జనరలుబాడీ సమావేశము జరుపుచున్నాము. మన సంఘచరిత్రలో ఈ సమావేశము అతి ప్రాముఖ్యమైనది. ఈసందర్భమున రాష్ట్ర యువజనకాంగ్రెసు సంఘసభ్యులు, వర్కర్లువచ్చి సంఘ నిర్మాణమునకు తోడ్పడవలసినదిగా కోరుచున్నాను.

వి.యస్. సుందరరావు,
అధ్యక్షుడు.

లోకాభిరామాయణం

ఒక పెద్దమనిషిలో దోషం కనిపించింది. పొరపాటు వుండవచ్చు నన్నాడొకడు. కాదు, తప్పు అని దిద్దినాడింకొకడు. చిన్నలవి తప్పులు, పెద్దలవి పొరపాట్లు అని శాసించాడు తీర్పరి.

రోజూ అబద్ధంచెప్పేవాడిని ఎవరూ గణించరు. సత్యసంధుడు ఒకసారి అసత్యమాడెనా, అదేదో ప్రమాదం కల్గిందని భావించడం సహజం. కర్నూల్ మండల కాంగ్రెస్-కమ్యూనిస్టు రాజకీయ లోకంలో శ్రీధర శేషశర్మగారిని బాధించే చిక్కే అట్టిది (మా. పేజి 4 కాలం 2). ఆమండల కాంగ్రెస్ ముఖ్యులు కొందరు నిప్పుతో చెలగాటమాడుతున్నారు. నిప్పు స్వభావం తెలియదా? దానికి స్నేహితులు కొందరు, పరాయివారు కొందరు వున్నారా? ప్రతిసంగతీ స్వానుభవైక వేద్యమయ్యేవరకు వేచివుంటే, ఈ మానవజీవితం చాలదు.

పెద్దలు! ఎందులో? వయోవృద్ధులు కాదుసుమా జ్ఞానవృద్ధులే వాస్తవంగా పెద్దలు. ఎవరినడత ఆదర్శనీయమో వారు పెద్దలు. పదుగురిలోవార చతురత కల్గినవారు పెద్దలు (పాఠకులకు గుర్తున్నదనుకుంటా. ప్రథమ ఆంధ్ర కమ్యూనిస్టు-కాంగ్రెస్ సమితి (?) కర్నూల్ మండలంలో ఏర్పడింది. దానికి శైవ శర్మగారే కథానాయకులు. మేము వెంటనే గట్టిగా చెప్పతీస్తిమి. దరిమిలాన పత్రమ కాంగ్రెస్‌సమితి పునర్నిర్మాణమయినది)

పట్టపగలే ఖూనీ. రాత్రి వం ద్ర కాం తి విమించిన 'పెల్మెట్రీ' పెట్టిన జనబాహుళ్యం మధ్యన బాహాటంగా ప్రతిపక్షం హత్య. మనలోంల్లకెవ్వరో "కన్నుండియు చూడనేరనివారు, చెవులుండియు వినలేనివారు" అను లోకోక్తి అతిరాలా అన్వయించేదేని

సైనూర్ దూస్తిరా ఇది పెదిమాట! ఎక్కడిదీ గుటలతం, స్వంద్వాతిర వద్దని? కాటుకంటిపేరు, పనికట్టవచ్చుంబడి నేలమిద్దెలో బెట్టి

తల్లీ: నిర్భీ పిర్భీ సి కన్నీరు మున్నీరు కావలసిందే గాని, ప్రయోజనమేమిటి?

అన్ని కాలాలలోకి అధికారం మహా హైనది అన్నారు. అంతేగాక, అధికారం మనిషిని అవినీతి పాలుచేస్తుంది; మరింత అధికారం వానిని మరింత అవినీతి పాలుచేస్తుంది అన్నారు. డాక్టరు భాషాహేబ్ ఈ మాటను అబద్ధం చేశారు. పరిహద్దు రాష్ట్రపత్రిదాని అయిన వెంటనే ప్రజలందరి బాధలను స్వయంగా తెలుసుకున్నారు. ఎవరైనా వెళ్ళి ఆయనతో తమ కష్టాలు చెప్పుకొనవచ్చును. ఇప్పుడింకొక చెయిబు చెబికావు. యుద్ధప్రయత్నానికి సహకారం చేస్తానని వాగ్దానంజేసి తను ప్రధాన మంత్రికాలేదట. (యుద్ధయత్నానికి ఆటంకం కల్గించక పోవడం వేరే ప్రశ్న) పదవులాక్రమించిన తర్వాత, ఇంతమాత్రం తమ పరిస్థితిని గుర్తెరిగి, తదనుసారంగా సర్వులైన అధికార్లంతా దేశంలో ప్రవర్తించగల్గితే, దేశం అమిత శీఘ్రంగా బాగుపడివచ్చు.

గిరిగీచేవారు, దాటేవారూ ఒకటే ఐనందువల్ల మన జాతీయోద్యమానికి అనేక వర్యాయాలు ముప్పు వాటిల్లింది. ఎట్లనో తప్పించుకొంటిరిగాని ఇది అదిలాటంలేదు. పురుషోత్తమదాస్ టాండన్‌జీ అన్నట్లు సోమరులను కాంగ్రెసునుండి తొలగించి, కష్టఫలబృందాన్నే కాంగ్రెస్ లోపల కట్టుదిట్టంచేయడం అవసరం. కాంగ్రెస్‌అంటే దేశసేవ. నిర్మలమైన మాతృసేవానిరతి అని విశ్వసించనివారు కాంగ్రెసును విడిచితే, ఉభయత్రా అది మేలు.

వస్త్రం రేషనింగ్

అస్సాంలో వస్త్రం రేషనింగ్ మొదలైనది. ప్రతివ్యక్తికి కోటా నిర్ణయించారు. ఒక ధోవతి, ఒక చీర, 10 గజాలు ట్విల్లు, 6 గజాల మార్కిన్‌గుడ్డ 6 గజాల లాంగ్‌క్లాత్ ఇస్తారు.



మీరు ఇంకను ఉబ్బసమున్నయెడల "శీఘ్రంగా నయముగును" "తప్పక తగ్గించును" అనేక మాయ మందుల ప్రకటనలవలన ఏల మోసపోయెదరు?

"శ్వాస-హరి"నే ఉబ్బస నివారణకు డాక్టర్లు నిర్ణయిస్తారు. ఇది కేవలం పైపై లక్షణాల పైనే కాక మూలకారణంపైనే పనిచేసే సక్రమమైన చికిత్స మొట్టమొదటి మోతాదు తగిలేటప్పటికి, గొంతుకలోని గుఱు, ఊపిరి ఆడకపోవటం మాయమవుతుంది. మీరు నిశ్చలంగా నిద్రిస్తారు: బాగా తిని అరిగించుకుంటారు. క్రమంగా పోయిన ఆరోగ్యం కుదురుబడుతుంది. తరచుగా మీ ఊపిరి తిత్తులకు మంచిబలం కలుగును. ఉబ్బసరోగము మిమ్ము పూర్తిగా విడిచిపెట్టిపోవును.

3.6.12 డోసుల సీసాలు, రు 3-8-0. రు. 6-12-0. రు. 10 ల ఖరీదుకు మంచి వెదుకు అందరివద్ద దొరుకును.

మద్రాసు స్టాకిస్టులు:—
మెసర్సు: అప్పా & కో, పైనాపిల్‌బజారురోడ్డు.
„ శ్రీ క్రిష్ణన్ బ్రదర్సు, తంబుచెట్టివీధి.
„ అమృత రత్నాకర ఫార్మసీ, గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేసేవారు:
డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.



PUROHIT
SHWAS-HARI

డిస్మెరైన్

బహిష్టులో కడుపునొప్పికి అద్భుతమగు మందు వెల 1-8-0. పోస్టేజి వేరు.
హైవేర్ ట్రేడింగ్ కంపెనీ పాలమూరు అత్తిలిపోస్టు, పశ్చిమగోదావరి జిల్లా.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వర గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, ఊర్ధ్వవాతం, చచ్చు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7-0-0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. కేవలం ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.



300 అంకణాల స్థలం విక్రయం

నెల్లూరు, వి. ఆర్. కాలేజీకి తూర్పున, రైలురోడ్డుకు పడమరప్రక్క, సౌతు స్టేషనుకు ఉత్తరంగావుండే నా తాలూకు య 0-50 ట్లు,అనగా షుమారు 300 అంకణాల స్థలము తోకుగా విక్రయించబడును. వివరములు నావల్ల తెలుసుకోవచ్చును.

నెల్లూరు వెంకట్రామానాయుడు
జమీన్‌రైతు-నెల్లూరు.

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం

చింతలూరు

బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి దంతములు కట్టు ఆసుపత్రి.



కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని, పూర్తిసెట్టుగాగాని కట్టబడును. పండ్లు కట్టుటమేగాదు, దంత - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. చెడినపండ్లు బాధలేకనే సునాయాసముగా తీసివేయబడును.

డా॥యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & ప్లీహా వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,

11, పడమరమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, ఖార్నవీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం, P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.

పౌరశిక్షణ జాతీయ కళాశాల

అఖిలభారత విద్యార్థికాంగ్రెస్ యాజమాన్యమున మే 8 నుంచి ఒకమాసం 'సిటిజన్‌షిప్ కాలేజి' నడుపబడును. సామాన్య విద్యాలయాలలో నేర్చుకొను విద్యకుతోడ్పడు పరిపూర్ణ పౌరసత్వము చేకూర్చుటకై విషయాలు ఈకళాశాలలో బోధించబడును. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, ఆర్థిక, సాంఘిక శాస్త్రములతోపాటు జర్నలిజం, ఆర్గనైజేషన్, లా, సంగీతం, శరీర వ్యాయామక్రీడలు వగైరాగూడ కాలేజీలో నేర్పబడును. రాష్ట్రీ విద్యార్థికాంగ్రెసుల ద్వారాగాని, కాంగ్రెస్ అసెంబ్లీలద్వారాగాని, నెలసరి ఖర్చుల 50 రూపాయలతోసహా దరఖాస్తులు పంపుకోవలెను.

రంగా, హుమాయూన్‌కబీర్, భరతన్ కుమారప్ప, ఆర్యనాయకం, మసాని, పాటిల్, దేవ్, సర్దార్‌లాల్‌సింగ్, రామచంద్రన్, వాడియా, ఆశాదేవి, కమలాదేవి, రోహిణదేవి, కోటంరాజు రామారావుగారలు యింకాకొందరు ఉపన్యసిస్తారు, జకీర్ హుస్సేన్, సంపూర్ణానంద, గిరి, ఖ్వాజా, యింకా రాఫ్ యూసుఫ్‌గారలుగూడ ఆహ్వానింపబడిరి.

పల్లెటూళ్లు

సూళ్లూరుపేట

బజారులోకి మంచిరకం గుడ్డలు వచ్చేదే తొందరగా అన్నీ ఉద్యోగులే కావివేస్తే ఇతరులగాని రైతులకు మంచి వస్త్రం బొత్తిగా దొరకదే:

వమరవెల్లి

గతనెల 23 తేది శ్రీ త్రిపురాన రామచంద్రనుగారి అధ్యక్షతన సమావేశమై గ్రామ యువజనకాంగ్రెసును స్థాపించిరి. సుగ్గు ధనమూర్తిరెడ్డిగారు అధ్యక్షులుగను, సుగ్గు అప్పారావురెడ్డి, గంటా చెంచయ్యగార్లను కార్యదర్శులుగను ఎన్నుకొనిరి. అధ్యక్షులు యువజనసంఘముల ఆవశ్యకతనుగురించి మాట్లాడిరి.

•

ఉత్తరవిశాఖజిల్లా కాంగ్రెస్‌అసెంబ్లి కార్యవర్గం ఏప్రెల్ 22 న సమావేశమై, కార్యాలయం శ్రీకాకుళంనుండి నర్సన్నపేటకు మార్చుటను, మేనెల 15 తేదిలోగా ప్రతి తల్లాకాంగ్రెసు అసెంబ్లిసభ్యులు తాముయివ్వవలసిన చందాలు యివ్వాలనీ, అట్లు యివ్వనిపక్షంలో తమసభ్యత్వమును గోల్పోవుదురని తీర్మానించిరి.

సోంపేట

ఈపేటకు కొంతదూరంలో కరువుపనులుచేసే గ్యాంగులో ఈనెల 28 తేది ఒకకుర్రవానిని పాము కరిచింది. వెంటనే అక్కడి బర్మాకాంటిక్ట రక్షణ సంఘంవారు ఆకుర్రవానికి తగుచికిత్స చేయించి రక్షించిరి. యిట్టిసందర్భంలో కరువుపనుల దార్లీవారు తగుశ్రద్ధ తీసుకోవడం మంచిది.

మార్కాపురం

కోఆపరేటివ్‌స్టోర్సు తేదో ఉద్యుతో అవసరమని పాతమెంబర్లకే ఒక్కొకరికి 20 షేర్ల చంతున యిచ్చి షేరుకు రూ 5-0 చంతున వసూలు జేశారే. యింతకంటే యితర గ్రామాలనుండి వ్యాపారం కోసం, కూలినాలి చేసుకోడంకోసం, యీ వూరికి వచ్చి యిక్కడ యేమాత్రమూ భూమి బుట్రా లేకుండా యెన్నోకుటుంబాలు వారు జీవిస్తున్నారే; అట్లాంటి వాళ్ళకు ఒక్కొకరికి ఒక్కొక షేరు చంతున యిస్తే యిదంతా సద్వినియోగమనిపించుకునేదేమో!

శ్రీరామశర్మ.

గూడూరు

.........................గారిచరిత్ర వినతగియున్నది. సంఘటనల్ని సేకరిస్తున్నాము. ఇక ముద్రాపకులదే ఆలస్యం.

—కాస్టాఫ్

•

నరసింగరావుపేటలో ఏక్‌దమ్ముగా రెండుఇండ్లు పరకరామప్రీతిఅయిపోయినవి. యూన్నవీధిలో మంగలివారిమూలగృహం పడికప్పలో మంటలురేగాయి. ఈ హారం కత్తెరకులోగానే ఆరంభంలాయింది.

—స్వ. వి.

వార్తాలహరి

శ్రీమతి సరోజినీనాయుడు రెండవకుమారుడు రణధీర్ ఏప్రిల్ 28 తేదిన బెంగుళూరులో మరణించాడు. తల్లిపుత్రులకిదే మా సానుభూతి.

అ్రమెరికా కుమారుడు ఖైదీఐనాడు. ఇటలీ దేశభక్తుల ఆధీనంలో వున్నాడు. ఇతడు జర్మనులకు చిక్కినతర్వాత, రేడియోలో విశేషంగా నాజీప్రచారం చేసేవాడు. ముసోలినీనిపోయినట్టుగా, ఇటలీ దేశభక్తులు చంపివేసిన ? గురిలో ఇతడు చేరుగదా పాపం!

మీరు మిలుటంబంలోని వారందాకలని మీకు అవసరమైనసూలు పనుకుకొండి.-వారినంతనూలులేక ఇబ్బందులు పడుతున్న చేనేతపనివారలకు గాంధీజీ సలహా అని విద్యుత్రోటవార్త.

మంగళసూత్రం కట్టే విషయంలో అభిప్రాయభేదంవల్ల ఒక వివాహం నిల్చిపోయిందని పొన్నూరు వార్త. పంజాబ్‌లో మంగళసూత్రం కట్టరు. మన ఈ దక్షిణాదిన దాని అమిత పట్టింపు. వరుడు కరాచీ వంతులవాడు. వరుడు కమ్యూనిస్టు తమ పద్ధతికి మంగళసూత్రం కట్టడం విరుద్ధమని, వివాహం మానుకొన్నాడట. ఒకమాట: వివాహంలో కమ్యూనిస్టు పద్ధతి అని ఎక్కడున్నది? దేశకాల పాత్రానుగుణంగా నడుచుకోవలెగాని, వివాహానికి ఒడిగట్టిన కన్యకకి మంగళసూత్రం కట్టనని మొండికిపడటం న్యాయంకాదు. వరుడు పునర్విచారణ చేయుగాక!

బ్రిందవలో 'లా' కాలేజి పెడతారు. సిండికేట్ ఆమోదించింది. ఏలూరు భీమవరం కాలేజీలను జూలైలో ఆరంభించి, విశ్వవిద్యాలయానికి అనుబంధిస్తారు. నెల్లూరు వి. ఆర్. కాలేజిలో వాణిజ్యశాఖను పెట్టడానికి, గవర్నమెంటువారికి ఏర్పాటయ్యేవరకు వీలులేదని సిండికేట్‌లో నిర్ణయించారు.

వైమానిక శిక్షణకు సంబంధించిన పేరకాల నిర్మాణం: కరముగుర్యంగా గణితశాఖ పునర్నిర్మాణం. అధ్యాపకులు సంచారంచేసే భవనముల త్రైలములు. ఆహారద్రవ్యాల పరిశోధన. పలవృత్తి కృషి-రసాయన శాస్త్ర ఉన్నత పరిశోధన. గ్రంథాలయ భవనాభివృద్ధి. జ్యోతిషాయుర్వేద శాస్త్రముల అధ్యాపనకి ప్రాచీనపద్ధతిని సంస్కృతం అభ్యసించేందుకు ఏర్పాటు. వ్యాయామాభివృద్ధి నిర్మాణం, ఇవన్నీ ఆంధ్ర విశ్వవిద్యాలయ యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘం ఏప్రెల్ 27 న పర్యంచించింది.

గ్రామోద్యోగులకు వరువృత్తాల ఏప్రిల్ 1 వ నుండి ఈ రేట్ల ప్రకారం ఇస్తున్నారు. తలారి, వెట్టి, నీరుగంటి నెలకు రూ 7 లు. కరణం అసిస్టెంటు కరణం రూ 5 లు. హెడ్మన్, మనిగాని, పీటిహెడ్మన్, పీటిసూపర్నెంటు, ఇరిగేషన్‌షేపీ రూ 9. ఈ వర్గాలన్నీకలిసి మొత్తంమీద బడ్జెట్‌లో రూ 80 లక్షం అంచనా అవుతుంది.

ఇండ్ల అద్దెలు, 12-4-41 పూర్వం 12 మాసాలలో వుండిన అద్దెలకు నూటికి రూ 8-5-4 వంతున కంట్రోలర్ పెంచవచ్చును. అద్దెకున్నవారిని ఇంటి యజమాని పొమ్మంటే, విచారించి, న్యాయమైతే 3 నెలల నోటీసిచ్చి వారిని పొమ్మన వచ్చును. అద్దెకున్నవారి నోటీస్ అందుకుని అవసర మరమ్మతులు స్వంతదారు చేయించవలెను. లేదా అద్దెకున్నవారు చేయించి, అద్దెలో మినహాయించుకొమని కంట్రోలర్ ఉత్తర్వు చేయగలరు. ఇండ్లద్దెల కంట్రోల్ కొత్తసవరణల తాత్పర్యం.

నెల్లూరుజిల్లా జన్‌సర్వీస్:

అన్యాయం

ఆదిసమాటతప్పిన శ్రీ ఆంధ్రా సర్వీస్ ఓనర్ యూనియనుకు కనీసం జవాబైనా ఇవ్వదలచుకోలేదు కాబోలు. మహమ్మద్ అబ్దుల్‌సలాం, కార్యదర్శి, నె. జి. మోటార్‌లేబర్ యూనియన్.

సవరణ

ఏప్రెల్ 20 జమీన్‌రైతులో 'పల్లెటూళ్లు'గూడూరు వార్తలలో (2వ పేజి) పంచాయతీ 'కోర్టు'కు బదులు 'బోర్డు'అని పఠించి, సవరణ గమనించేది.

మోటార్ లేబర్ మహాసభ.

ప్రథమ ఆంధ్రరాష్ట్ర మోటార్ లేబర్ మహాసభ నెల్లూరులో మే 20 న శ్రీ వి. వి. గిరిగారి అధ్యక్షతన జరుగుతుంది. వివిధ మండలములలోని సంఘ కార్యకర్తలు వెంటనే శ్రీ చుండి జగన్నాథం (ఆనరరీ కార్యదర్శి నె. జి. మోటార్ లేబర్ యూనియన్-జమీన్‌రైతు, నెల్లూరు.) గారితో సంప్రదించవలెను. —ఆహ్వానసంఘం.

కృష్ణ ప్రతినిధులు:- ఏలూరుతాలూకా ఊటూరి ప్రకాశరావ్. S. S. L. C. బగం, ఫోటాపాటి సత్యనారాయణ, కో. రామయ్య. కో. అంజయ్యగారలు. బెజవాడతాలూకా తటవర్తి లక్ష్మణరావు. కె. సీతారామయ్య. రత్నం, వి. వెంకటనారాయణగారలు గుడివాడతాలూకా గొలను శ్రీరాములు, దా. వెంకటరత్నం, తా. వీరాంజనేయులుగారలు. పామర్రుఫిర్కా మానవరెడ్డి రాఘవయ్యగారు.

ఒంగోలు పశు ప్రదర్శనం

ఒంగోల్ పశుప్రదర్శనం ఏప్రెల్ 25 తేదిన జయప్రదంగా జరిగింది. శ్రీ వి. వి. గిరిగారు ప్రదర్శనాన్ని ఆరంభించారు. స్వాగతోపన్యాసంలో దారా గోపాలశాస్త్రిగారిట్లన్నారు. ఆవులు కోడె దూడల్ని ఈనినప్పుడు మాత్రం శ్రద్ధగా చూస్తారు. మిగిలినప్పుడులేదు. దుక్కిసంగతి, పాలం పాటూ చూసుకుంటున్నారే గాని ఇతేమీ ఆలోచించరు. ఇకనైనా ఆవులను శ్రద్ధగా పెంచాలి. మద్రాసుకుపోలే ఆవులు వట్టిపోగానే నరికేస్తున్నారు. కొన్నిటిని మాంసంకోసం చంపివేస్తున్నారు. ఇదికూడదు. ఇలా ఆయితేజాతిచస్తుంది. సమరసహకార పశుపోషణకు సంఘం పెట్టాలి.

మద్రాస్ మేయర్ రాధాకృష్ణపిళ్లెగారధ్యక్షత వహించారు.

చిత్ర జగత్

యోగివేమన

ఈనెల 26 వ తేదీ బుధవారం ఉదయం వాహినీ పిక్చర్సువారి క్రొత్త తెలుగుచిత్రం "యోగివేమన" షూటింగ్ ప్రారంభోత్సవం మద్రాస్ న్యూటోన్ స్టూడియోస్‌లో జరిగింది. సినిమావ్యాపార ప్రముఖులు, నటీ నటులు, పత్రికారచయితలు, పెక్కురు ఆవుర్వానికి వచ్చేశారు. పూజానంతరం వాహినీ పిక్చర్సు డైరెక్టర్ల సంపూర్ణ్యులు శ్రీమూలా లక్ష్మీనారాయణస్వామిగారు, కెమేరాస్విచ్ ఆన్‌చేశారు. 'భక్తపోతన' చిత్రం డైరెక్టుచేసిన శ్రీ [illegible] రెడ్డి గారు ఈచిత్రాన్ని డైరెక్టుచేస్తారు. [illegible]య్య లింగమూర్తి, యం. వి. రాజమ్మ [illegible] పాత్రలు ధరిస్తారు.

స్వర్గసీమ

"స్వర్గసీమ" చిత్రం తయారై విడుదలకు సిద్ధంగా ఉన్నది. వానకాలముకుముందు విడుదలచెయ్యడమా. వానలు వెళ్ళిన తర్వాత విడుదలచెయ్యడమా అని ఆలోచిస్తున్నారు. బహుశః ప్రజాదాహుళ్యాన్ని అంతయూ చిత్రం చూడటానికి వీలయ్యే అనుకూల వాతావరణ పరిస్థితులాలోచించి విడుదలచేస్తారేమో.

(బుల్లిటీ)

యుద్ధం

యూరప్‌లో ముగిసినట్లే

బెర్లిన్ పడిపోయింది. డెన్మార్క్‌లో జర్మన్ సేనలు లొంగినవి. నార్వేలోని జర్మన్లు లొంగేసంగతి యోచిస్తున్నారు. ఇటలీలో యుద్ధం సమాప్తమైంది. 10 లక్షల శత్రుసేన ఆస్త్రసన్యాసం చేసింది. ఈనాల్గుతీరాలు అప్పుడే పనిచేసరికి యూరప్‌యుద్ధం ముగియవచ్చు. అక్కడక్కడ గొర్రిల్లాపోరాటాలు వున్నప్పటికీ యుద్ధం ముగిసినట్లే పరిగణించవచ్చును.

రంగూనుకు దక్షిణాన బ్రిటిష్‌సేనలు దిగివున్నవి. సముద్రమార్గాన, భూమార్గాన రంగూనుమీద దెబ్బ తీస్తున్నవి. బోర్నియోలో మిత్రసేనలు కొన్నిదిగినవి. అండమాను దీవులపై దాడి జరిగింది.

జగత్కథ

ముస్సోలినీ మాయమైపోయినారు. ఈసారి కొండెతోనే హతాత్తుగా. ఇతడి ఈ దుర్మరణానికి కారకుడు ఉత్తర ఇటలీ దేశభక్త ప్రభుత్వ కమ్యూనిస్టు వైస్‌ప్రెసిడెంటు.

మొన్నటి సందేశంలో స్టాలిన్ ఇచ్చినమాటలు కొంత మనసుకు శాంతినిస్తున్నవి. యుద్ధం మిడిమేలంగా సాగుతున్నంతవరకు ఇల్యాఎహెర్నిన్‌బర్గ్ అనే రచయిత ద్వారా జర్మన్ జాతిపై ద్వేషం అపరిమితమైన ద్వేషం వెళ్ళగ్రక్కించినా, ఆఖరు ఘట్టంలో స్టాలినుకు మతి భ్రమ తప్పింది. మళ్ళీ మనలోకంలోకి వచ్చి, జర్మనీ పతనానంతరం జర్మన్లను విశేషంగా చిక్కులు పెట్టదలచుకోలేదని తెలియజేశారు. ఈ చిత్తప్రవృత్తి కడవరకు నిల్చివుంటే, ప్రపంచశాంతికి ఈ పర్యాయం భంగంరానేరాదు. తిరిగి ముసువువర్సెల్స్ సంధిలోవలె పగసాధించదమే ప్రధానమని మిత్రమండలి ఎంచితే, మళ్లీ మారణహోమం తప్పదు.

హిట్లర్ చచ్చాడనిచెబితే నమ్మటంగదా! కాని వాస్తవంగానే హిట్లర్‌మరణించాడని సాక్షాత్తు జర్మన్ రేడియోలో ప్రకటించారు. హిట్లర్ స్థానే డోనిట్జ్ అధిపతి అయినాడట. ఇప్పుడు కథానాయకుడు హిమ్లర్. ఇతడు బ్రిటన్, అమెరికాలకు 'శరణు' అన్నాడు 'రష్యాకుకూడా కల్పిచెప్పు' అని జవాబు వెళ్ళింది. హిట్లర్‌చచ్చింది హుళక్కి, అదంతా ఒక నాటకంలేఅని ఒకపర్యాయం, హిట్లర్, గోబెల్స్ ఆత్మహత్య చేసుకున్నారనీ మరొక పర్యాయం మాస్కో రేడియోలో ప్రకటించారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో నాటకం రక్తికట్టింది. ఇప్పుడు తెలిసిందిగదూ. మాలటోవ్ ఈ సభకు ఎందుకు వచ్చిండీ? క్రొత్త (అమెరికా) ప్రెసిడెంట్ ట్రూమన్ అధికారం ఇవ్వకముందే, ఆయన కోర్కెను మన్నించి స్టాలిన్ తన ప్రతినిధిని ఫ్రిస్కో సభకు పంపుతున్నాడని ప్రకటించాడు జ్ఞప్తివుందిగదూ? ట్రూమన్ రమ్మన్నది ఒకందుకు, మాలటోవ్ వచ్చింది ఒకందుకు.

చూచిరమ్మంటే కాల్చివచ్చేరకం మాలటోవ్: లిట్వినోవును మరిపిస్తున్నాడు: ఎంత సమయస్ఫూర్తి గలుసుడనం! అనుకున్న పనులన్నీ అయినవి. యుక్రేను, వైట్‌రష్యాలకు ప్రాతినిధ్యం సంపాదించాడు. లుబ్లిన్ పోలండు ప్రభుత్వానికి చోటివ్వనిదే, అర్జంటైనాకు సభలో తావులేదని తగవు పెట్టుకున్నాడు. కడకు అర్జెంటైనాకు ప్రవేశం దొరికింది గాని, తన ఆమోదం దానికిలేదని లోకానికి వెల్లడి చేయించాడు. అన్నిటికన్నా ముఖ్యం లోకసంరక్షణ సభఅధ్యక్షస్థానం రష్యాకుసంపాదించాడు. అమెరికా విదేశాంగమంత్రి స్టెటినియసును శాశ్వత అధ్యక్షునిగా చేయాలని జరిగిన ప్రయత్నాన్ని భగ్నంచేశాడు. వంతుల ప్రకారం బ్రిటన్, అమెరికా, రష్యా, చైనాలకు అధ్యక్షస్థానం వస్తుంది.

మన మాటకూడా కడపట ఒక ముక్క చెప్పినందుకు ఈ పుణ్యాత్మునికి జడియఅమెరికా దేశాల ప్రతినిధికి, [illegible] లిపైనాటీవుల ప్రతినిధికి కృతజ్ఞులం.

స్వతంత్ర ఇండియా ప్రతినిధులు త్వరలో సభలోకి వస్తారని ఆశిస్తున్నానని మాలటోవ్ ప్రకటించాడు. శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ప్రచారం ఈ విధంగా ఫలించింది. ఈప్రభావం సర్ రామస్వామి మొదలియార్‌గారి ప్రసంగాలలోకి కాస్త దూసుకుపోయింది. 'సర్వమానవకోటి శ్రేయం' 'చిన్నజాతులకు తగినస్థానం' 'అనియూవానిగా చెబుతున్నాను' అసలుమాట చెప్పరాదు:- నేనుకాదు మాదేశానికి ప్రతినిధిని, శ్రీమతి విజయలక్ష్మీపండిట్, నేను ఇండియా గవర్నమెంట్ ఏజంటును.

మైకావర్కర్ల ప్రథమమహాసభ

తెన్నూరులో మే 6 న మైకావర్కర్ల ప్రథమ మహాసభ జరుగనున్నది. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు తదితర రైల్వే యూనియన్ల నాయకులు పాల్గొనున్నారు.

వెల స్వల్పం:   ఫలమధికం:

నవసంజీవి మాత్రలు

చుంటు, సొరుకు, బద్దంటు, మూత్రంవెంట రక్తము, తెలుపు, పసిమి, మెరుపు, మొక్కలగు అన్నివిధములైన శగరోగములు హరించును. గ్యారంటీ యివ్వబడును.

20 మాత్రలు సీసా 1కి 20-0-0.

యస్. వి. శాస్త్రి అండ్ కో.,
మున్నవరం, పెరిదేపిపోష్టు.
(వయా) ఒంగోలు.

పాడి పేటస్టోర్సు ★

నూతనవస్త్రాలయం
(సౌందర్యమహల్ ప్రక్కన)
— ట్రంకురోడ్డు - నెల్లూరు.—

మావద్ద అన్నిరకములు పట్టు, నూలు, చీరలు, పంచలు, రుండువాలు, యితర రకములు సరసమైనధరలకు లభించును.

ఒకమారైకు యెదురుచూడు: మీమిత్రుడు,
కె. రంగయ్య శెట్టి

ఘోషాయి చిటుక.

బ్రహ్మాండమైన కుష్టువులు, వాపులు, కురుపులు, దంతవెళిది, పత్యములేని తియ్యని మందుతో 40 రో. పూర్తినివారణ. 3 పూటల మందువలన నుగుణము లేదనువారికి రు 1000 బహుమతి. నిరుపేదలకు నాచెంతనుండి సేవించువారికి మందుఉచితం. వారం మందు రు 5/-.

మల్లవరపు రామమూర్తి,
మహిమలూరు (పోస్టు) ఆత్మకూరుతాలూకా
నెల్లూరు జిల్లా.

క్షీవర్ & స్ప్లీనువ్యాధులన్ను
గ్యారంటీగా నయముచేసే,
డా॥జగన్నాథశతపథిసన్సు నౌపడా వారి
టెక్కలిమందులు
వాడుడు వివరములకు
డా॥ శతపథి గవర్నర్‌పేట,
అరెండేలుసత్రంఎదురుగా.బెజవాడ.

సుధా చంద్రిక.

"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"
అన్ని చోట్ల దొరుకును.
ఫీలిసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

లెప్రోర్‌క్యూర్
(రిజిష్టర్డు)




సవాపేహ, కుష్టు, బొల్లి,
మొదలగువర్ణ చర్మవ్యాధులకు గ్యారంటీచికిత్స.

చికిత్సలకువ్రాయండి.   చికిత్సానంతరం
లక్ష్మీ అండ్ కో., (రిజిష్టర్డు)
H. O. వాల్తేరు R. S. • అపాలాపెటై 137.
గాంధీనగరం, బెజవాడ.   మద్రాసు.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు,   నెల్లూరు.

జమీన్‌రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్థ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6

మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, రాచపుండ్లు ఎంతకాలాన్నుంచివున్నా, ఏ పరిస్థితులలో వున్నా, ఆపరేషనులేకనే త్వరలో నెమ్మది చేయబడును.

డాక్టర్: ధనంజయనాయుడు,
శింగరంవారివీధి - నెల్లూరు.

కుష్టు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీచికిత్స, ఫ్యాటలాగు ఉచితము, బి. వి రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

డాక్టర్ వెంచట్స్
చర్మరంజన్
(రిజిష్టర్డ్)
చర్మరోగములకు
చర్మరంజన్‌డిపో నెల్లూరు

1. సిద్ధమకరధ్వజ మాత్రలు:- బలహీనత, క్షయ మొ॥ వానికి 40 మా. రు. 15-0-0
2. వసంతకుసుమాకరం మాత్రలు:- మధుమేహము, అతిమూత్రము మొ॥ వానికి 60 మా. రూ. 15-0-0.
3. ఆనందసుధ:- సమస్తవ్యాధులకు 8 ఔ॥ రు. 3-0-0.
4. పూర్ణచంద్రోదయం మాత్రలు:- బలహీనతకు వీర్యవృద్ధికి 40 మా రు 10-0-0.
5. ప్లీనుధ:- ప్లీహ సమస్తవ్యాధులకు 60 మా. రు. 4-8-0.
6. ఆరోగ్యసుధ:- సమస్తమేహవ్యాధులకు 60 మా. రు. 4-0-0.

మావద్ద యింకను 250 రకములమందులు, మాగ్రంథములును ఎల్లప్పుడును సిద్ధముగా వుండును.

డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి.   (M.S.M.Ry.)

ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము,యౌవనముకు
(అన్నిషాపులలోను)

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అన్యాచారముండి నుంచుల విముక్తులవేస్తుంది. చిగురు చడవనవరంలేదు. వారం మందు రు 7-0-0.

వాక్టరు బొమ్మా శేషపుటు
(పక్షవాత స్పెషలిస్టు) వంతపేట - నెల్లూరు

పరిబేజము, బుడ్డలకు ఆపరేషను

ఆపరేషను లేకుండా 1935 వ సంగనుండి వేలకొలది రోగులకు చికిత్సచేసి ఆనేక యోగ్యతా పత్రములు పొందియున్నాము.

వ్రాసి పరిచయములకు :-

రేలండ్ కో
గాంధీనగరం :: బెజవాడ

పమిడేరు (కొత్తకాల్వ) రైతులకోర్కెలు

కోవూరుతాలూకా పమిడేరు ఆయకట్టుభూములకు నీగరి నెల్లూరు భూముల కోదాలు సాగుబడికి నీళ్లు కావలెను. ఏటేటా అక్టోబరు, నవంబరు నెలలలో వచ్చే వెల్లువలవల్ల మునుగుడు ఏర్పడకుండా, బ్రిటీషు దొర్ల క్రిస్టి భూములు రెండు అదనుగా వుండవలెను. ఇదివరకు ద్రావుడు కొంతమట్టుం తగ్గించి, షటర్సు పెట్టి, రిజర్వాయర్లో తగ్గినీళ్లు వున్నప్పుడు కూడా కొత్త కాల్వకు నీరు వచ్చేయు ఆయ్యేటట్లుచేయవలెను. అనువైన రావులో ఇంకా రెండు ఆక్విడెక్టులు కట్టించి, కొత్తకాల్వ వరంపేరు పైదేటిలో నడుతూ కాల్వ గండ్లుపడకుండా కావాడవలెను. తలమంచి వద్ది పాలెం కత్తరాన అల్లూరు చెర్వు నల్లయి భూము దగ్గర పమిడేటి కలుజును కొంత వెడల్పు చేయ వలెను. రిజర్వాయరులోని వాస్తినీటిని ఒక ఎస్కేప్ ఛానల్ గుండానేగాక, మరిదేవి భూముగుండా కూడా సమానంగా విడిచిపెట్టి, పమిడేటికి వెల్లువరాకుండా చూడవలెను. కొత్తకాల్వ ఆయకట్టు క్రిందిభూములు శిర్వజాస్తి భూములే గనుక, పట్టాప్రకారం, భూము లకు నీటివచ్చేయు లేనందునా, వెల్లువల బాధవల్లా సాగైన పైరు చెడిపోయినందుకు, ఇవ్వవలసిన రిమిషన్ ఇవ్వకపోవడం అన్యాయం; క్రమంగా దాన్ని ఇవ్వవలసినది.

పమిడేటి కొత్తకాల్వ రైతుమహాసభ 30 ఏప్రిల్ శ్రీ పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి (వి. ఆర్. కాలేజి అర్థశాస్త్ర అధ్యాపకుడు)గారి అధ్యక్షతన జరిగింది. శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు సభను ప్రారంభించారు. సభలో భావికార్యక్రమం చర్చించిన తర్వాత దిగువ వారిని రైతుసభ కార్యవర్గంగా ఎన్ను కోవడమైనది.

గౌరవ అధ్యక్షుడు—పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి ప్రతినిధులు:—ఉడసగుంటపాలెం పన్నపురెడ్డి సుబ్బ రామిరెడ్డి. బొజ్జవారిపాలెం, పెళ్లకూరు ఆదివిరెడ్డి. కమ్మపాలెం, విన్నగుంట వెంకటప్పనాయుడు నాయుడుపాలెం, అద్దంకి తాతాచార్యులు. మోపూరు రేబాల పేరారెడ్డి. పెదపుత్తేడు, తుంగా సుబ్బరామి రెడ్డి. రేగడచెలికె, ఒక్కమూతుల సుబ్బయ్య. వెయ్యిళపాలెం, పందిటి నారపరెడ్డి. వద్దిపాలెం, బెల్లంకొండ నారయ్య. ఎబురలపాలెం, పాలకీర్తి చినసుబ్బయ్య. సభకు 13 గ్రామాలనుండి ప్రతిని ధులు వచ్చారు. గ్రామానికి ఒకప్రతినిధిని కార్యవర్గం లోకి ఎన్నుకున్నారు.

(2వ కాలం కొరవ)

మనం-గాంధీవాదులం, సామ్యవాదులం లేక ఏ వాదానికి చెందనివారంకావచ్చు. ప్రశ్న ఏమంటే. దేశస్వాతంత్ర్యాన్ని మనం కోరెదమా? లేదా ధార్మ తాయుత ప్రభుత్వ సాధనకై ఐక్యమవుదామా వద్దా? ముందుకు వస్తున్న అన్ని శక్తులనూ మనం దీని సాధనకై సంఘటిత పరచాలి. మనం కలవారెవారు ఏ రాజకీయ తత్వాలకు చెందినా, ప్రజాస్వామ్య మందు విశ్వాసం కలిగి, ఏ త్యాగమైనా చేయ సంసిద్ధులు. నిన్న అభివృద్ధికరమైన శక్తులని నా భావము స్వాతంత్ర్య పోరాటం అవసరమైనప్పుడల్లా మన రాష్ట్ర భేదాలలో సంఘర్షణ రాకుండా పన రించుకోవలెనని ప్రార్థిస్తున్నాను.

ప్రజలకు రాజకీయ స్వాతంత్ర్యం యిచ్చిం చాలని ఆశింపిస్తే మనకు ప్రియమైన కొన్ని సినాదాలను మంచి తత్వాలకు సంబంధించిన కొన్ని భాగాలను మానంగా పెట్టవలసిన అవ సరము కలగవచ్చు.

స్వాతంత్ర్యంలభించిన తరువాత మనమన తత్వా లను అనుసరించుటకు స్వేచ్ఛ లభించును. ఈ భావాన్ని కలుగజేసుకుంటే హైదరాబాదులోని ప్రజా పున్యమానికి ఉజ్వలమైన భవిష్యత్తు కలదు.

కందుకూరు: పంచాయతీబోర్డు నౌకర్లు ఏప్రిల్ 11 వ వరకు మాసినారు. పురమంతాపుర్చింది ధుదుటు బొగ్గులేవడు? శ్రద్ధవహించి అధికార్లుకగిన చర్యలుగొనవలెను. —పురవాసి

అతడులేకుంటే దేశమేలేదు

(మొదటిపేజీ కొరవ)

దీని అదక్కతకు మరోకారణం:- బ్రిటిషుసా మ్రాజ్యానికి భారత సంస్థానాలు రెండవరక్షణ వలయం. భారతీయ స్వరాజ్యప్రాప్తిని నిరోధించి ఎదు రించటానికి ఏర్పాటు చేయబడ్డవి. ఉప్పొంగి, ముం దుకు వస్తూవున్న భారత స్వాతంత్ర్య పోరాటానికి నేటూ, రేపూ. ఈసంస్థానాలే అటంకాలు.

స్టేట్ కాంగ్రెస్

ప్రముఖమైన హైద్రాబాదుసంస్థానం తనపాత్ర నిర్వహించవలసియున్నది. ప్రజాపుద్యమాన్ని ముం దుకు నడపటానికి ఒకేపుద్దేశ్యంతో, ఒకేదారిలో ఏకైకలక్ష్యాన్ని సాధించటానికి ఐక్యంగా పనిచేసి ప్రజలను విదేశీయ పరిపాలననుంచి విముక్తులగా వించి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించటానికి బలమైన కేంద్రసంస్థ అవసరమన్నవిషయం సువిది తమే. ఇదేసందర్భములో నేను స్టేటుకాంగ్రెసుపై వున్న నిషేధాన్ని జ్ఞాపకంచేస్తున్నాను. ఈసంస్థ మీ అందరికీ నిషేధింపబడింది. ఎందుకు? మొదటిసం గతి:- దాని ఆదర్శం బాధ్యతాయుత ప్రభుత్వం. రెం డవది, అది మూడుప్రాంతాలను ఒకేసూత్రములో కూర్చుతుంది. ఆసంస్థమాత్రమే బాధ్యతాయుత ప్రభు త్వమును సాధించుటద్వారా ప్రజల కష్టాలను తొల గించగలదు. అది బలీయుంగానూ, సర్వవ్యాపక మైందిగానూ వుంటుంది. చాలాత్వరలోనే స్టేటుకాం గ్రెసు నెలకొల్పటానికి నాతో సహకారంచేయుమని మిమ్ములను కోరుచున్నాను.

ప్రభుత్వాధికారం సంపూర్ణంగా ప్రజాధీనం కావ లెను. రాజకీయదాస్య శృంఖలాలు తెగనిదే, ఇతర ములైన బంధనాలను తొలగించలేము. అందుకని రాజకీయ తీర్మానప్రకటన వృష్టంగాచేయాలని నేను ప్రార్థిస్తున్నాను. కొందరు ప్రాతినిధ్య ప్రభుత్వం అం టారు. మరికొందరు (Rasponsive) జవాబిచ్చే ప్రభుత్వంచే తృప్తిపడతారు. కమ్యూనిస్టుమిత్రులూ, మీ మహాసభ ప్రజా మంత్రివర్గాన్ని కోరుతారు. ముందు ముందు యింకెన్నో వూతపదాలు వినపడ గలవు. దానినపై అకరిదవ్యాలతో కృశించే.పరిణం భవిష్యత్తును ప్రస్తుత పరిస్థితులలో ఏ కల్లబొల్లి సం స్కరణలూ బాగుచేయలేవు. రాజకీయ, ఆర్థిక, సాం ఘిక దాస్యంనుండి ప్రజలను విముక్తులను చేయగలి గేది కేవలం బాధ్యతాయుత ప్రభుత్వమే.

కిసాన్‌మజ్దూర్ ప్రజారాజ్యం

నేను కాంగ్రెసువాది ప్రత్యేకస్థానాన్ని స్పష్టీక రిస్తాను. అతడు భారతదేశానికి సంపూర్ణ స్వాతం త్ర్యం వెంటనేకావాలని కోరుతాడు. హైద్రాబాదులో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని వాంఛిస్తాడు. అన్ని రకాల పీడననూ నిరాకరిస్తాడు. కిసాన్‌మజ్దూర్ ప్రజారాజ్యంవాంఛ అతన్ని నడిపిస్తున్నది. దాన్ని నెల కొల్పటానికి నిరంతరం ప్రయత్నిస్తాడు. స్వాతం త్ర్యపోరాటం తాత్కాలికమైన వంటుబాట్లువున్నా సాగగలదు. సంస్థాన ప్రజాపుద్యమం భారత స్వా తంత్ర్య పోరాటంలో ఒకఅంగం. సంస్థానప్రజలు కేవలం భారతీయులు. ఎంతమాత్రం సందేహంలేదు. వారు ప్రజాస్వామిక భారతపౌరులుగా వుండటానికి వాంఛిస్తారు. భారతదేశంలో ఏమాత్రం సంబంధం లేకుండా అతడు విడిగావుండలేడు. దానినగానైనా, స్వాతంత్ర్యములోనైనా భారతదేశం ఒకేఖండంగా వుండగలదు. మనం స్వతంత్ర భారతదేశములో- కాదు-దాని అంతర్భాగంలో వుండటానికి వాంచి స్తాము. మనలను మాతృసంస్థనుంచి వేరుచేయజా లరు. సంస్థానములు, వాటికవి స్వతంత్రములను వాదము భారతప్రజలను మరిన్ని భాగములుగా విభ జించుటమే హైద్రాబాదు. మరియూ భవిష్యత్కాల మునందు జీవించేశక్తిగల యితర సంస్థానములు, స్వాతంత్ర్య ప్రజాస్వామిక భారతదేశంలో అంతర్భా గంగా వుండగలవని. మనం నిర్భయంగా ప్రకటించ వలసియున్నది. (కొరవ 1-వ కాలంలో)

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
అసలు 108/40 E. P. 310/1944.

వాది: కేతిరెడ్డి వెంకారెడ్డి
ప్రతివాది. మారి తిరిపిగాడు

యీక్రింద వివరించిన స్థిరాస్తిని కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టువారివల్ల 10—5—45 తేదిన యీలం వేయబడును.

నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్ యిలాకా అల్లూరు సబ్‌రిజిష్టరులో చేరిన సింగపేట గ్రామ రామన్న చెరువు పారుదలక్రింద ప్రతివాదికి హక్కు అను భవం కలిగియుండెడి నె 142 రు పట్టా దాఖలా కోరు మాగాణి సర్వే నె 3300/ఎ. యె 1.38 టులో సర్వ భూమికి హద్దులు. తూర్పు: వాది శాలాప భూమి. ద॥ పారుదల కాలువ. ప॥ మామిడాల చినకొం డయ్యభూమి, వు॥ మద్యల తిరిపిగాడుభూమి. యీ హద్దులలోని యె 0.50 టు సర్కారుసాం రు200లు.

కావలి 27—4—45 } బి. రంగయ్య, వాది ప్లీడరు.

నెల్లూరు డిస్ట్రిక్టుమునసబ్ కోర్టులో
E. P. 27/45. O. S. 238/42.

నెల్లూరు మున్సిపల్ కవున్సిలువారు — వాది.

1. సయ్యదు మొహిద్దీన్‌సాహెబు, 2. సయ్యదు అల్లావుద్దీన్‌సాహెబు, 3. సయ్యదు ముస్తఫా సాహెబు, 4. హనీబునిసాబీబి సాహెబా, 5. నెల్లూరువర్మనెంటుఫండులిమిటెడ్‌వారు -ప్రతివాదులు.

1 to 4 ప్రతివాదులకు యిందువల్ల తెలియచేయున దేమనగా:—యీనెంబరు డిక్రీప్రకారం 5-వ ప్రతి వాదికి 1 to 4 ప్రతివాదులవలన రావలసిన మొత్తము రాబట్టుకొనుటకు 5 వ ప్రతివాది దావా ఆసామీసం ఆస్తిని యీలమునకుకోరుచూ యీనెంబరు వారం టుదరఖాస్తు దాఖలుచేసికొనియున్నారు. యీ నెంబ రున పరదు E.P. 1 to 4 ప్రతివాదులకు Sale Notice నిమిత్తం 7-5-45 దికి వాయిదా వేయ బడివున్నది. గనుక 1 to 4 ప్రతివాదులకు నదరువిష యమై యేమైన ఆక్షేపణయున్నయెడల స్వయముగా గాని ప్లీడరుద్వారాగాగాని ఆదినం పగలు 10 గంట లకు కోర్టునహాజరై కోర్టువారితో మనవి చేసుకో వలెను. లేనియెడల పరదు E. P. యీనెంబరు 1 to 4 ప్రతివాదులపరోక్షమున విచారించి తీర్మానిం చబడును. టి. ఆర్. సరసుశివం, 5 వ ప్రతివాదిప్లీడరు.

We regret we could not supply to all people due to heavy rush. However we assure you we will supply the same and still finer goods at an early date.

N. B. For the convenience of the LADIES, sales on 10th May '45 will be exclusively for them only.

BHARATHI MART

TRUNK ROAD :: NELLORE.

ఈ మధ్య క్రొత్తరకములు వచ్చినప్పుడు అందరికిని సరిగా చేసేందులకు చింతించుచున్నాము. అయినను శీఘ్రకాలములోనే మరల ఇవ్వగలమని ప్రక టించుచున్నాము. స్త్రీల సౌకర్యమునకుగాను 10-5-45 విక్రయం మగవారికిలేదు.

భారతీమార్టు

ట్రంకురోడ్డు :: :: :: నెల్లూరు

స్థాపితం 1918. నెం. 2523.

కో ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు లిమిటెడ్ - నెల్లూరు

9—4—45 నుండి వడ్డీరేటు జాస్తిచేశారు.

ఈహెడ్డాఫీసు, కావలి బ్రాంచిఆఫీసులోను, క్రిందివిధంగా డిపాజిట్లు తీసికోబడును.

1. కరెంటు అకౌంటు: రు 50 లతో ప్రారంభించి దినసరినిల్వపై వడ్డీ సంగనకు ½% (రు 0—8—0.)
2. సేవింగ్సు: రు 5 లతో ప్రారంభించి దినసరి నిల్వ పై సంగకు 2% వడ్డీ.
3. ప్రావిడెంటు డిపాజిటు: డబ్బు నిలవజేసేగానే కొత్త పద్ధతి 3½% కాంపౌండు వడ్డీ. పిల్లల చదువు లకు, వృద్ధాప్యంలో రక్షణకుక్రొత్త మార్గం. లెక్క 1 రూ. తోనే ప్రారంభం.
4. ఫిక్సుడు డిపాజిట్లు: 6 మాసాల నుండి 3 సంగముల కాలపరిమితికి 1½% నుండి 3% వడ్డీరేటివ్వబడును.

అన్నిరకాల బ్యాంకింగు వ్యవహారములు నడుపబడును. జిల్లాలోని సహకారసంస్థలకు పెట్టుబడిపెట్టుసంస్థ యిదే. ప్రభుత్వ ఋణపత్రములు, వ్యక్తుల డిపాజిటుమొత్తముల హామీపై వ్యక్తులకుగూడ ఋణములొసగబడును.

వివరాలకు: కార్యదర్శి, లేక కావలి బ్రాంచిమేనేజరు.

ఇండ్లజాగాలు అమ్మకం

నెల్లూరు దండాయుధపురంలో నాతాలూకు 85 అంకణములు కోస్తులం అమ్మకమునకు సిద్ధంగాయున్నది. తూర్పువాకిలి, కాలేజి, క్లాసుటవరుకుయెదుట, మూడురోడ్లకు వెంబడి. చాలాసౌకర్యం.

నాగులమిట్టరోడ్డు కొత్తకాలవదగ్గర కాంపౌండు గోడలతోటవుండు 200 అంకణములు ఖాళీస్థలంగూడ. ఇదియు తూర్పుదక్షిణం వాకిళ్లకు అనుకూలం.

స్టోన్‌హౌసుపేట, నెల్లూరు. } వివరాలకు: రేబాల పట్టాభిరామరెడ్డి.

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)